# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## ఎన్నికలలో అన్ని టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలి



**ఎన్నికల కమీషన్ ఆదేశాలు పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రకాల టీమ్‌లు అప్రమత్తంగా ఉండి ఎన్నికల కమీషన్ ఆదేశాలను అమలు పరుస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు పరచడానికి టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

2లో...

# ప్రారంభమైన పూల పండుగ



**రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు**

**ఆకర్షణీయంగా నిలిచిన బతుకమ్మలు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ గడ్డపై బతుకమ్మ వేడుకలను దశాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ జరుపుకోవడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం శీతాకాలం తొలిరోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుంది. ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంగిలి పువ్వుతో ప్రారంభమయ్యే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు.

2 లో..



## రామగుండం బిఆర్ఎస్ పార్టీలో అలక వహించిన కార్పొరేటర్లు

**సమన్వయం చేస్తున్న ప్రభుత్వ విప్ సుమన్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో మున్సిపల్ కార్పొరేటర్లకు ఎమ్మెల్యేకు సమన్వయం లోపించినట్లు కనిపిస్తుంది. రామగుండం నియోజక వర్గంలో అత్యధిక శాతం ఓటర్లు కలిగి ఉన్న మున్సిపల్ ప్రాంతంలో కార్పొరేటర్ల సహకారం అత్యవసరం ఉంది. ఎమ్మెల్యే కొంత మంది కార్పొరేటర్లతో సమన్వయంతో ఉండటం లేదని, కొన్ని అంశాలలో అందరినీ కలుపుకుపోవడం లేదని, కొన్ని నెలల క్రితం కార్పొరేటర్ల ఫోరం కూడా ఏర్పాట్లు చేశారు. ఈ కార్పొరేటర్ల ఫోరం అంతాకూడా అధికార పార్టీతోపాటు అసమ్మతీయులుగా గెలుపొందిన వారు ఉండటం గమనార్హం.

2లో...

## ఈ నెల 16న సింగరేణి లాభాల వాటా చెల్లించడం లేదు

**ఈసి పర్మిషన్ కోసం ఎదురు చూపులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు ఈ నెల 16న చెల్లించాల్సిన లాభాల వాటా చెల్లించడం లేదు. ఎన్నికల కోడ్ ప్రకటించినందున ఎన్నికల కమీషన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సాధించిన లాభాల్లో కార్మికులకు 32శాతం వాటా చెల్లించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ సింగరేణి యాజమాన్యానికి ఆదేశించారు.

2లో...

# ప్రారంభమైన పూల పండుగ

మొదటి పేజి తురువాయి..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో మహిళలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు ప్రకటించడంతో బాలికలు కూడా పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాలు బతుకమ్మ సంబురాలతో నిండిపోయాయి. ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలు మహిళలతో కిక్కిరిసి పోయాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తంగెడు, గులాబి, చామంతి, మల్లె, మందార, బంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురవకపోవడంతో పూలు కూడా పెద్దగా పూయలేదు. దీంతో మహిళలు పూల కోసం ఇబ్బందులు పడాల్సినపరిస్థితి నెలకొంది. కిలో బంతిపూలు రూ.100 ధర పలుకుతుంది. అయినప్పటికీ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలు పూలను కొనుగోలు చేసుకొని బతుకమ్మలను పేర్చారు. తంగెడుపువ్వు కూడా సరిగా దొరక్కపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తెలంగాణ సాంప్రదాయం సాంస్కృతి ఉట్టిపడే విధంగా బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మపండుగ సాంప్రదాయం ఏ విధంగా మొదలైందో చెప్పుకునేందుకు పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాములు పెత్తందార్లతో నలిగి పోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళలు బతుకులు దుర్భరంగా ఉండేవి. నవాబులు, భూస్వాములు. పెత్తందార్ల అకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుంటూ తోటి మహిళలు బాధపడ్డారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుక వమ్మ, బతుకమ్మ అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... పాట వెనుక ఉన్న మర్మం ఇదేనని మహిళలు అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ సంబురాలు ఖండంతారాలకు చేరాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మొదటి రోజు ఎంగిలిపువ్వుతో ప్రారంభమవుతాయి. రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నానె బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజుల అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు ఏపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి రోజుఅమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. బతుకమ్మలను ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలు పూర్తవ్వగానే బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఏ రోజు పూలను ఆ రోజు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజులు ఆనందోత్సహాలతో వేడుకలను జరుపుకుంటారు. తెలంగాణ సాంస్కృతిని విశ్వవ్యాప్తం చేసింది బతుకమ్మ పండుగ అన్నారు. మధ్యలో నిరాధారణకు గురైన బతుకమ్మ పండుగను ఇంటింటికి చేర్చిన ఘనత తెలంగాణ ఉద్యమానిదేనన్నారు. ఆడపిల్లలను బతుక అమ్మ అని మనసారా ఆశీర్వదించే పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో బతుకమ్మ పండుగ ప్రముఖ పాత్ర వహించిందన్నారు.

# రామగుండం బిఆర్ఎస్ పార్టీలో అలక వహించిన కార్పొరేటర్లు

మొదటి పేజి తురువాయి..

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 మంది కార్పొరేటర్లలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు మినహా మిగిలిన 42 మంది కార్పొరేటర్లు అధికార పార్టీలోనే ఉన్నారు. అత్యధిక మెజారిటీతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు అందరికీ సమ న్యాయం చేయడం లేదని, పార్టీ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంలోనైనా అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. పార్టీ నియమ, నిబంధనలతో ఉంటామని అంటున్నారు. ఇటీవల ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీకి మద్ధతుగా ఉంటున్న కార్పొరేటర్లకు ప్రత్యేక హోదాను కల్పిస్తుందని కొంత మందికార్పొరేటర్లు ఆరోపించారు. అలాగే పార్టీకి సంబంధించిన కొంత మంది కార్పొరేటర్లను కాదని ఇతరులను వారి వారి డివిజన్లలో ఇతరులను పార్టీ ఇన్‌ఛార్జిగాలు నియమించారని ఆరోపిస్తున్నారు. ఈ మేరకు శనివారం నాడు కార్పొరేటర్ల ఫోరం పక్షాన దాదాపు పది మంది కార్పొరేటర్లు చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను ఆశ్రయించారు. కార్పొరేటర్ల ప్రతిపాదనలు పరిష్కారం చేయడానికి వెంటనే రామగుండం ఎమ్మెల్యేతో ఫోన్ ద్వారా సంప్రదించి కార్పొరేటర్ల సమస్యలను వెంటనే పరిశీలించాలని బాల్క సుమన్ చర్చించినట్లు కార్పొరేటర్లు తెలిపారు. వెంటనే స్పందించిన రామగుండం ఎమ్మెల్యే కార్పొరేటర్లను ఆహ్వానించి శనివారం రాత్రి సదరు కార్పొరేటర్లతో చర్చించి, కార్పొరేటర్లతో సమన్వయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందరికీ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యేతోపాటు ఆయన వర్గీయులందరూ కూడా ప్రయత్నాలు కొనసా గిస్తున్నారు. కాగా కార్పొరేటర్ల సమస్య రామగుండం ప్రాంతంలో హాట్ టాపిక్‌గా తయారైంది.

# ఎన్నికలలో అన్ని టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రకాల టీమ్‌లు అప్రమత్తంగా ఉండి ఎన్నికల కమీషన్ ఆదేశాలను అమలు పరుస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.జిల్లాలోని కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కోడ్‌ను పకడ్బంధీగా అమలు పరచడానికి టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కోడ్‌కు ముందు 6603 పలు రకాల ప్రభుత్వ ప్రచారానికి సంబంధించి గోడలపై రాతలు,బ్యానర్లు,ఫ్లెక్సీలు,ఇతరత్రా



తొలగించమని,ఇందులో 2534 ప్రభుత్వ,4069 ప్రైవేట్ ప్రాంతాలలోని తొలగించడం జరిగిందని తెలిపారు.అనాధికార మద్యం రవాణాను అరికట్టడంలో భాగంగా అబ్కారీ శాఖ అధికారులు,సిబ్బంది 11 దాడులు నిర్వహించి 115.50 లీటర్ల అక్రమ లిక్కర్ సీజ్ చేయడం జరిగిందని,నాలుగు కేసులు నమోదు చేశామని తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అక్రమంగా మద్యం,నగదు తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంతో పాటు వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగు తుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా డబ్బు,మద్యం వంటివి తరలిస్తున్న వారి సమాచారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 1800 425 7620 లేదా 1950 లకు గాని లేదా ఫోటోలు,వీడియోలు సి విజిల్ యాప్ ద్వారా గాని తెలియజేయవచ్చని,అలాంటి సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.





## ఈ నెల 16న సింగరేణి లాభాల వాటా చెల్లించడం లేదు

మొదటి పేజి తురువాయి..

సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్స రానికి సాధించిన లాభాల్లో కార్మికు లకు 32శాతం వాటా చెల్లించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ సింగరేణి యాజమాన్యానికి ఆదేశించారు. 32 శాతంకు 39వేల మంది కార్మికులకు, అధికారులకు 711 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తారు. కాగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకోవాలని ముందు జాగ్రత్త చర్యగా, 16న చెల్లించాల్సిన లాభాల వాటాను యాజమాన్యం నిలిపివేసింది. తిరిగి ఎప్పుడు చెల్లిస్తారనేది యాజమాన్యం ప్రకటించాల్సి ఉంది.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



**- టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్‌రావు స్పష్టం చేశారు. ఏఐసీసీ కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ క్రిష్టఫర్ తిలక్ ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని మండల, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో శిక్షణ శిబిర సమావేశం నిర్వహించారు. కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలోని జయ గార్డెన్స్ వేదికగా కొనసాగిన ఈ సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి క్రిష్టఫర్ తిలక్ గ్రామ శాఖ, మండల శాఖ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మేనేని రోహిత్‌రావు మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, కరీంనగర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవినీతి పాలనకే సొంతమైన గంగుల కమలాకర్‌కి తగిన గుణపాఠం చెప్పే దిశలో కరీంనగర్ ప్రజలు సిద్ధమయ్యారని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహనాచారి, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పురముల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కొత్తపెల్లి మాజీ ఉప సర్పంచ్ కనక రెడ్డి, కొత్తపెల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పితృ అమవాస్య పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మొదటి రోజు బతుకమ్మ వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మహిళలు బతుకమ్మ వేడకలను వైభవంగా జరుపుకున్నారు. పలు గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద మమహిళల బతుకమ్మ ఆటపాటలతో కూడళ్లు కిటకిటలాడాయి. ఆటపాటల అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.



# యువత ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నిరుద్యోగ యువత ప్రాణాలతో ముఖ్యమంత్రి కేసీఆర్. బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతు ందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. టీపీస్సీఎస్ నోటిఫికేషన్ రద్దు కావడంతో మనస్థాపానికి గురై దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందని ఈ ఆత్మహత్య కేసిఆర్ ప్రభుత్వ హత్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రవళిక ఆత్మశాంతించాలంటే ఇలాంటి హత్యలు ముందు జరగకుండా ఉండా లని ఈ దివాలకోరు ప్రభుత్వాన్ని ప్రజాప్రతి నిధులను ఓట్లడుకోవడానికి గ్రామాల్లోనికి రాకుండా తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నిధులు, నియామకాలు, నీళ్ల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కరువవ్వడంతో పాటు రాష్ట్రాన్ని కేసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లతో అప్పుల పాలు చేసిందని ఆయన దుయ్యబ ట్టారు. కేసిఆర్ కుటుంబానికే కొలువులు వచ్చాయే తప్పా రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆయన పర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే భరోసా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మండ ఉపాధ్యడు పెంతల కొమరారెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు మాలోతు చరణ్‌సింగ్, మామిళ్ళ రాజిరెడ్డి, మండల కార్యదర్శిఉలు మామిండ్ల కొమురయ్య, జెట్టి రామ్మూర్తి, దుంపల ఇంద్రారెడ్డి, బత్తిని మల్లయ్య, కిసాన్ సెలన మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధయక్షుడు బేతి భరత్, బాహుసింగ్, సుధాకర్, రమేష్, కోటి, మహేష్, పోశాను సంపత్‌రెడ్డి, తిరుపతి, పైడి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల యూత్ కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల బిఆర్ఎస్ యూత్ కమిటీ అధ్యక్షునిగా శనిగరం గ్రామానికి చెందిన డ్యాగల రాజేష్(కృష్ణ)ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు పార్టీ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం పార్టీ అనుబంధ సంస్థలైన బిఆర్ఎస్ యూత్ కమిటిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇందులో అధ్యక్షునిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా అనిశెట్టి వినోద్, కొలిపాక రంజిత్, ప్రధాన కార్యదర్శిగా గన్నారపు అఖిల్, ప్రచార కార్యదర్శిగా ఊరాటి సాయిరాజులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పిఎసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాకాలుడిగా పరమశివుడు

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పరమశివుడు భూతనాథుడిగా మహాకాలుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో కొలువైయున్న శివలింగానికి మహాలయ అమావాస్య సందర్భంగా పురోహితులు శ్రీనివాస్‌శర్మ మహాకాలుడిగా ఆలంకరణ చేసి తీర్చిదిద్దడంతో ప్రత్యేక అలంకరణతో భక్తులకు పరామశివుడు దర్శనమిచ్చాడు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**-ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



సంస్కృతీ సాంప్రదాయాలను చాటుకునే బతుకమ్మ సంబరాలు ఎంగిలి పూల బతుకమ్మతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాటారం మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలను సేకరించి వాటిని ఒక చోట పేర్చి పూజలు నిర్వహించారు. తొలిరోజు ఆడపడుచులు ఆనందంతో గౌరమ్మను ఎంగిలిపైల బతుకమ్మగా కొలిచారు. అనంతరం ప్రతి గ్రామంలో బతుకమ్మ పండుగకు ఏర్పాటు చేసిన స్థలంలో తీసుకొని వెళ్లి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాడుతూ నృత్యం చేశారు. కాటారం మండలకేంద్రంలోని అంగడి బజార్, ముదిరాజ్ కమ్యూనిటీ హల్, ఆదర్శనగర్, చింతకాని క్రాస్ రోడ్‌లోని గణేష్ నగర్‌లో మహిళల బుతకమ్మ సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## హిజ్రాలకు నిత్యావసర సరుకుల అందజేత

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన ఎడ్ల సతీష్ తండ్రి ఎడ్ల సమ్మయ్య జ్ఞాపకార్థంగా మండలంలోని హిజ్రాలకు 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను దానంగా ఆదివారం అందజేశారు. ఈసందర్భగా హిజ్రాలు రూప, గౌరి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎడ్ల సతీష్, ఆత్మకూరి కుమార్, కొట్టె నరేష్, గగణ్ నారంగ్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో భాస్కర్ నాయక్ మృతి

మహముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

డెంగ్యూతో యువకుడు మృతి చెందిన సంఘటన మహముత్తారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన అజ్మీరా భాస్కర్ నాయక్(33) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిపారు. అనంతరం డెంగ్యూ నిర్ధారణ కావడంతో హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. భాస్కర్ నాయక్ మృతితో ఆకుటుంబంలో తీవ్ర రోదనలు మిన్నంటాయి.

## గంజాయి పట్టివేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి. సాయినాథ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గంజాయి అమ్ముతున్న తాటిగూడకు చెందిన దుమట్టి సాయికుమార్ అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 39 చిన్న ప్యాకెట్లలో సుమారు 100 గ్రాముల ఎండు గంజాయిని సీజ్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఇతను ఎండు గంజాయిని కిన్వట్, మహారాష్ట్ర నుంచి తీసుకొని వస్తున్నట్లు విచారణలో తేలింది. సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి. సాయినాథ్ సిబ్బందిని అభినందిస్తూ గంజాయి పైన ఉక్కు పాదం మోపాలని ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన అనిరెడ్డి స్వప్న భర్త శ్రీనివాస్ రెడ్డి (45) వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారు. ఆమెకు ఒక కూతురు, ఒక కుమారుడు కలరు. తన కూతురు పెళ్ళి కోసం చేసిన అప్పుల వల్ల ఆర్థిక స్థితి బాగా లేక గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి నుంచి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. మెరుగైన చికిత్స కోసం మీనాక్షి హస్పటల్ తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం చనిపోయిందని మృతురాలి సోదరుడు అబిడి రాజిరెడ్డి అబిడిపల్లి గ్రామం అను వ్యక్తి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కమిటీ సమావేశం

**ఉమ్మడి రిజర్వేషన్ తో నష్టపోతున్న ఎస్సీలు**

**ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జీ గుగ్గిల్ల పీరయ్య మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పి.కరుణాకర్ మాదిగ**

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :



ఎమా ్మరీ ్పఎస్, ఎంఎస్‌పీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కన్వీనర్ పుల్లూరు కన్వీనర్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. మంద కృష్ణ మాదిగ చేపడుతున్న విశ్వరూప మహా పాదయాత్రకు మద్దతుగా జిల్లాలో పాదయాత్ర చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జీ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ కారణంగా ఎసీ ్సలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దశబ్దాల కారణంగా విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ, రంగాల్లో మాదిగలు, మాదిగ ఉపకులాలు నష్టపోతున్నారని, దీనిని అధిగమించేందుకు మంద కృష్ణ మాదిగ 29 ఏళ్లుగా ఉద్యమిస్తూనే ఉందని తెలిపారు. 2000 నుండి 2004 సంవత్సరం నవంబర్ 5న వర్గీకరణ అమలు జరిగిందని, దీనితో 5 సంవత్సరాల కాలంలో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులకు విద్యా రంగంలో ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు సాధించి పెట్టిందని, కొందరు మాల సోదరులు సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణను అడ్డుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, నెమలి నర్సయ్య మాదిగ, వావిలాల స్వామి మాదిగ, వెంపల్లి మహేష్ మాదిగ, పడిదెల సతీష్, వాసంపల్లి సతీష్, కల్వల భద్రయ్య, గోసంగి దుర్గారావు, మబ్బు సురేష్, రవి పాల్గొన్నారు.

## వరంగల్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను

ములుగు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిశోర్ ఝూను శుక్రవారం ములుగు ఎసీ ్ప గౌస్ ఆలం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఎస్పీతో పాటు ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏఎస్‌పి సిరిశెట్టి సంకీర్తన్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**సౌమిత్రి వృద్ధుల సంరక్షణ కేంద్రం**
The Best old age home in karimnagar, chaitanyapuri.
సకల సదుపాయాలు, ఇంటిని మైమరిపించే ఆహ్లాదకర వాతావరణం ఆప్యాయత, అనురాగాల పొదరిల్లు.
**సంప్రదించండి:**
**9030007954, 9959062666**

# ఎంపీ అరవింద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే ప్రజలే సరైన బుద్ధి చెబుతారని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అరవింద్ నేనే పసుపు బోర్డు తెస్తానని, నేనే తెచ్చినానని అంటాడని, మైక్ పట్టుకోవడం, తనను పట్టుకొని ముసలోడు అనే వ్యాఖ్యలు చేయడం తన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. నిజామాబాద్ ఎంపీగా కోరుట్ల నియోజకవర్గానికి చేసింది ఏమన్నారు. మైక్ దొరికితే నోటికి వచ్చినట్లు మాట్లాడడే తప్పా అభివృద్ధిపై ధ్యాస లేదన్నారు. తన అమ్మమ్మ ఊరు కోరుట్లని కోరుట్లలో పోటీ చేస్తానని చెబుతుంటే అమ్మమ్మ ఊరు కోరుట్లకు చేసిన అభివృద్ధి చూపాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు తాగడానికి నీళ్లు లేవని, ఈ ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమి చెప్పాలన్నారు. రైతులకు 24గంటల నాణ్యమైన కరెంట్ అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. పనిచేయని నాయకులకు కోరుట్లలో చోటు లేదని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలువబోతున్నాడన్నారు. కోరుట్లలో ప్రతి వార్డులో అన్ని రకాల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులకు ఓటు వేయకుండా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు చేయాలని సూచించారు. కార్యకర్తలంతా శక్తి వంచన లేకుండా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ అన్నంల లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ పోగుల ఉమారాణి, కోఆప్షన్ సభ్యులు రేంజర్ల కళ్యాణి, సీనియర్ నాయకులు అనూప్‌రావు, అన్నం అనీల్, కౌన్సిలర్లు గుండోజి శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణంతో పాటూ పలువురు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మాతృమూర్తి వేముల మంజులమ్మ మరణించగా స్వగృహం వేల్పూరులో మంజులమ్మ చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## దేవీ శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైన దుర్గామాత ఆలయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలో గల శ్రీదుర్గామాత ఆలయం దేవీ శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పెండెం గణేష్ మాట్లాడుతూ అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయంలో 15న అమ్మవారు శైలపుత్రి అవతారం, 16న బ్రహ్మాచారిణి అవతారం, 17న చంద్రఘంట అవతారం, 18న కుష్మాండ అవతారం, 19న స్కందమాత అవతారం, బోనాలు 20న కాత్యాయిని అవతారం, 21న కాళరాత్రి అవతారం, 22న మహాగౌరి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి రావాలని ప్రచారం

చిగురుమామిడి, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రోజున జరిగే సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రజా ఆశీర్వాద సభకు చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో శనివారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ఉపసర్పంచ్ ముక్కెర పద్మ-సదానందం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్కెర సదానందం, పన్యాల భూపతిరెడ్డి, ఆకవరంమఠం శివప్రసాద్, పన్యాల నాగిరెడ్డి, మహిళా నాయకురాలు ఆకవరం భవాని, గొల్లపల్లి అరుణ తదితరులు పెద్ద ఎత్తున ఇంటింటికి తిరుగుతూ బొట్టుపెట్టి ఆహ్వానించారు. మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రజలను తరలించటానికి, సభ విజయవంతం కోసం నియమించిన ఇంచార్జులు సైతం గ్రామాల్లో గత నాలుగు రోజుల నుండి విస్తృత ప్రచారం చేశారు. సీఎం ఆశీర్వాద సభతో చిగురుమామిడి మండలంలో రాజకీయ సందడి వాతావరణం నెలకొంది.

## దళితులకు ఎంపీ అరవింద్ క్షమాపణ చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు, దళితులకు ఎంపీ అరవింద్ క్షమాపణ చెప్పాలని దళిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అరవింద్ పసుపు బోర్డు సమావేశంలో కోరుట్ల ఎమెమ్మెల్యే దళితబంధు పథకంలో లబ్దిదారుల నుండి రూ.3లక్షలు లంచం తీసుకున్నారని, ముసలోడు అని విమర్శించడం సరికాదన్నారు. దళితబంధు పథకంలో లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై అరవింద్ నిరూపించాలని, లేకుండా చట్టపరమైన చర్యల్లో భాగంగా ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వనతడుపుల అంజయ్య, దుంపాల నర్సురాజనర్సయ్య, చెప్యాల నర్సయ్య, నూతిపెల్లి గంగరాజుముత్తయ్య, ఎంపీటీసీ బోడ గంగాధర్, మారంపెల్లి బాపురావు, గోపు ప్రశాంత్, లంక తుక్కారాం, కుంటాల వికాష్, కంటి లకృతి, బద్ది శేఖర్, అంబేద్కర్ సంఘ నాయకులు హన్మంతు, రాకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మా గౌడ్స్ మద్ధతు “గులాబీకే” బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న గౌడ సంఘం నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ గౌడ సంఘ నాయకులు, గౌడ కులస్థులు, గౌడ సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి సంఘం నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గౌడ కులస్థుల ఉద్దేశించి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని, అన్ని వర్గాల సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే గౌడ కులస్థులు తాటి, ఈత చెట్లకు పన్ను కట్టే విధానాన్ని రద్దు చేయడం జరిగిందని అన్నారు. గౌడ సంఘం అధ్యక్షులు కొండపాక రమేష్ మాట్లాడుతూ.... తమ పార్టీ సంపూర్ణ మద్ధతు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డికే ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్థులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డికే తాము ఏకగ్రీవ మద్ధతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొల్నేని సత్యనారాయణ రావు, గౌడ సంఘం ఉపాధ్యక్షులు వొల్లాల చిరంజీవి, పబ్బు కృష్ణమూర్తి, పల్లెర్ల కొమురయ్య, మొగిళి, నాగపూరి సదానందం, తిరుపతి, రాజు, మాచర్ల నగేష్, సదానందం, బొనగాని రమేష్, తిరుపతి, కొండపాక సదానందం, రామకృష్ణ, సోమారపు రాజు తదితరులు పాల్గొన్నారు.




## త్యాగాల తెలంగాణాలో నిరుద్యోగుల ఆత్మహత్యలా..?

### ప్రవల్లిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తాగ్యాల తెలంగాణాలో నిరుద్యోగులు ఆత్మహత్యలు పాల్పడడం ప్రభుత్వం విఫలమేనని, ప్రవల్లిక కుటుంబానికి తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్-2తో పాటూ డీఎస్సీ పరీక్షలను వరుసగా వాయిదా వేస్తుండడంతో తీవ్ర మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని బృందావన్ గర్ల్స్ హాస్టల్‌లో ప్రవల్లిక అనే విద్యార్థినీ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం బాధకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తూ తరుచుగా వాయిదా వేస్తుండడం వల్లే విద్యావంతులైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతుందన్నారు. విద్యార్థులు, యువత ఆత్మహత్యలకు, బలిదానాలకు పాల్పడవద్దని ఉద్యోగాల భర్తీ కోసం కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలతో రాష్ట్ర సర్కార్‌పై ఒత్తిడి తెచ్చి ఉద్యోగాలను సాధించుకుందామన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేస్తున్న కేసీఆర్

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ దళితులను మసోం చేస్తూనే ఉందని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దింపుదామని మెట్‌పల్లి మాల సంఘ ఉపాధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లా డుతూ దళితులకు, బీసీలకు, మైనార్టీలకు మోచేతుకు బెల ్లం రాసి తీనుమన్నట్లు ఉందన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని తెలిసి గ్రామానికి 5దళిత బందు యూనిట్స్ జారీ చేశారని, ఈ ఆశతో దళితులను మీ వెంట తింపుకుంటున్నారన్నారు రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ పెత్తందారు వ్యవస్థకు దళితులు సరైన బుద్ధి చెబుతారన్నారు.

## నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌లకు మాస్ట్రో విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త



నేడు ప్రకటించిన నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌లకు పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు చిలివేరి రష్మిత, సంకోజి వైష్ణవి, కొండ మేఘనలు ఎంపికయ్యారు. ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 80వేల చొప్పున 5సంవత్సరాలకు మొత్తం రూ. 4లక్షలు మంజూరీ చేయబడుతాయని కళాశాల కరస్పా ండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటూ ఉపన్యాసక బృందం అభినందించారు.

# వైభవంగా మొదలైన బతుకమ్మ సంబరాలు

- జగిత్యాల జిల్లాలో మొదలైన పూల పండుగ సంబురం
- తొమ్మిది రోజులపాటు వాడ వాడల బతుకమ్మ ఆటలు
- ఈనెల 22న సద్దుల బతుకమ్మ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. జగిత్యాల జిల్లాలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మతో అంగరంగ వైభ వంగా ప్రారంభమ య్యాయి. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనది. పల్లె, పట్నం, వాడ అని తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా ఈ ఉత్సవా లను మహిళలు, యువతులు జపెత్ర అమావాస్యతో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ప్రతిగ్రామం, పట్టణం, వీధిలోని ముఖ్య కూడళ్లల్లో చిన్న పాటి భావి తవ్వి చుట్టూ ముగ్గులు వేసి అందులో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూ వలయాకరంగా తిరుగుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధమైన పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను జగిత్యాలలో ప్రారంభించారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుంది. మనం దేవునికి పూలను పెట్టి పూజిస్తాం. కానీ పూలనే పూజించే విశిష్టమైన సంప్రదాయమే బతుకమ్మ పండుగను తెలంగాణలో విశిష్టత ఉంది. ఈనెల 22న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, యువతులు ఘనంగా జరుపుకు నేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, బంతి మొదలైన పూలతో బతుకమ్మలను అందంగా తయారుచేసి కొత్తబట్టలు ధరించి జానపద పాటల రూపంలో ఉన్న ఉయ్యాల పాటలు పాడుతూ ఈ పండుగ జరుపుకోవడం ప్రత్యేకత. జగిత్యాల జిల్లాతో పాటు వివిధ వాడల్లో ,జగిత్యాల పట్టణంలోని బటిృవాడలో బతుకమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట పెట్టి మహి ళలు చుట్టూ తిరుగుతూ ఉయ్యాలా పాటలు పాడి సంబురంగా జరుపుకున్నారు. విద్యానగర్, హనుమాన్‌వాడ, మార్కాండేయ నగర్, పోచమ్మవాడ, గాంధీనగర్, చిలుకవాడ, శివవీధి, పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో చిట్ల లత, మాధురి, లక్ష్మి, మంజుల, రాజ్యలక్ష్మి, మంగ, మాధవి, శారద, శైలజ, రోజా, మనీషా, విజయ, శ్రావణి పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండల కేంద్రంలోని హర్షశ్రీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సిరిపుర్ ప్రసాద్, ఎర్రంశెట్టి మునీంధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని హర్షశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి, బతుకమ్మ పాటలతో, ఆటలతో ఆడిపాడి వాయనాలు ఇచ్చి పుచ్చుకొని పిండి వంటలు పంచుకొని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్షశ్రీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సంకోజు నరేష్, మహ్మద్ ఆఫ్సర్, తిప్పర్తి భూమయ్య, కె. రజిత, నవీన్‌కుమార్, సతీష్, దేవేంధర్, సుస్మిత, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్‌కు సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పశు వైద్య పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎస్. రాంచందర్ పూర్తి స్థాయి డైరెక్టర్‌గా పదోన్నతి బాధ్యతలు చేపట్టడంతో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నయన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా తరపున హైదరాబాద్‌లోని రాష్ట్ర పశువైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి మెమోంటోతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని పశువైద్య శాఖలో ఎదుర్కొంటున్న వివిధ ఫీల్డ్ సమస్యల గురించి విన్నపించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి, రాష్ట్ర సంఘం అసోసియేషన్ ఉపాధ్యాక్షులు ఆనంద్, ఎలిగేటి రవీంధర్, ఉపాధ్యాక్షులు మహమ్మద్ ఆజాంఖాన్, దైవ వీణ, రాజేష్, గరిగంటి రవి, నాగరాజు, ప్రశాంత్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూపతిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి సర్పంచ్ భూపతిరెడ్డి జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, పాక్స్ చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు, కౌన్సిలర్ కూతురు రాజేష్, సర్పంచ్‌లు మహేశ్వరరావు, మల్లయ్య, నారాయణ, నాయకులు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎంగిలిపూల బతుకమ్మ..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణలో ప్రత్యేకమైన పండుగా బతుకమ్మ. ఆడబిడ్డలు సంతోషంగా జరుపుకునే పండుగా బతుకమ్మ శనివారం ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా నిర్వహంచారు. మహిళలు అందరూ రంగు రంగుల పూలతో ,గునుగు, తంగేడు, సీతజడపూలు, బంతి, చామంతి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ. బతుకమ్మ ఉయ్యాలో అంటూ ,పాటలకు అనుగుణంగా స్టెప్పులు వేస్తు మహిళలుఅందరూ సంబురంగా ఆడి పాడారు.

## ఎన్నికల నిర్వహనపై అధికారులకు అవగాహన సదస్సు

-మానకొండూర్ ఎన్నికల నిర్వహన అధికారి లక్ష్మీకిరణ్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:




కరీంనగర్ జిల్లా మానకొండూర్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని ఎలక్షన్ కో. ఆర్డినేషన్ పై రెవేన్యూ, పోలీస్ అధికారులకు ఎన్నికల నిర్వహనపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని శనివారం అలుగునూర్ లో గల ఓ ప్రయివేట్ బాంకేట్ హాల్‌లో నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజక వర్గం ఎన్నికల నిర్వహన అధికారీ లక్ష్మీకిరణ్, రూరల్ ఏసీపీ, కరుణాకర్ రావు, నోడల్ అధికారి, ఏసీపీ మాధవి, తో పాటుగా వివిద మండలాల తహాసీల్దార్లు, సీఐలు, ఎస్సైలు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు సిబ్బందికి విధి నిర్వహన, ఎన్నికల నిర్వహనపై శిక్షణ యిచ్చారు.

## సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

అవినాష్ మహారాజ్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అవినాష్ మహారాజ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో పారాయణం హనుమాన్ చాలీసా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి శనివారం హనుమాన్ ఆలయంలో ప్రతి ఒక్కరికి చాలీసాతో పాటు పారాయణం నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సకల విఙ్ఞాలను హరించడానికి ప్రతి శనివారం హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో చింతావార్ ప్రకాష్, ఫడ్ విశ్వనాథ్, బాబు ముండే, దేవిదాస్‌గౌలి, గైను పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే అందరికి సమన్యాయం

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఇటు దేశంలో అటు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంతోనే అందరికీ సమన్యాయం జరుగుతు ందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అర్షణపల్లి గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దొంతి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ యువతకు ఉపాధి కల్పించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఉపాధి కల్పన జరుగుతుందో ఏమో అని ఆశపడిన యువత ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం ఖాయమన్నారు. ఇది గమణించిన యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్తోనే సమన్యాయం అని భావించి వివిధ పార్టీల నుండి కానంరగెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

చెందిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో 42,43,44 వార్డులలో మన వారు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా వార్డులలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ వార్డులో పర్యటించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,రాధిక.జగిత్యాల పట్టణంలో గత 10సంవత్సరాలలో 1000 కోట్లపైన నిధులతో అభివృద్ధి చేశామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సమగ్ర అభివృద్ధి జరిగిందని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల అభివృద్ధి శూన్యమని,వీధి వ్యాపారులకు శాశ్వత షెడ్లు నిర్మాణం చేపట్టామని,సంపద పెంచి పేదలకు పంచే ఉద్దేశంతో కెసిఆర్ కార్యక్రమాలు చేపడుతున్నాడని,ప్రతిపక్షాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు.మరొకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధిచేసి చూపిస్తామన్నారు. జగిత్యాల ప్రజలే నా కుటుంబమని అన్నారు. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజాహిద్,కౌన్సిలర్లు ఫిర్దోస్ తారున్నం,కో ఆప్షన్ హసేన్ కుతేజా,హాసి బొద్దిన్,అహమ్మద్,పట్టణ,నాయకులు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడికి ఏకగ్రీవ మద్దతు ప్రకటించిన చిట్టాపూర్ విశ్వబ్రహ్మణ సంఘం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలలంలోని చిట్టాపూర్ గ్రామంలోని విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తీర్మానించుకుని శనివారం మద్దతు ప్రకటించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ సంఘ పూర్తి మద్దతు జువ్వాడికే ఇస్తామని జువ్వాడి గెలుపుకు అహర్నిశలు పాటుపడుతామని తెలిపారు. తెలంగాణ రాష్టంలోని విశ్వకర్మలకు టిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని అన్యాయం చేసిందన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన మలిదశ పోరాటంలో మొట్టమొదటిగా ఆత్మాహుతి చేసుకున్న స్వర్గీయ కాసోజు శ్రీకాంత్‌చారిని, తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య జయ శంకర్‌లు జీవితాంతం బ్రహ్మచారిగానే ఉంటూ తెలంగాణ కోసం పోరాడాని త్యాగాలు విశ్వకర్మలయని భోగాలు కెసిఆర్ కుటుంబ సభ్యులకు దక్కాయని, కెసిఆర్ విశ్వకర్మలకు తీవ్ర అన్యాయం చేశాడని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు విశ్వకర్మ సంఘ సభ్యులు తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. అంతకు ముందు జువ్వాడి నర్సింగరావు విశ్వకర్మ సంఘం



ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా జు వ్వాడి నర్సింగరావు విశ్వకర్మ సంఘ సభ్యులకు శాలువ కప్పి కా ంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎంపి అర్వింద్ ఇటీవల జరిగిన బిజెపి సమావేశంలో దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే మీద చేసినటువంటి ఆరోపణలను ఖండిస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌విగ్రహానికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేయడం ఎంపి అర్వింద్‌కు తగదని నియోజకవర్గ అభివృద్ధికై, సంక్షేమ పథకాల పంపిణీలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎంతో కృషి చేశారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ళ లక్ష్మినారాయణ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడడంతో చేయి విరిగి దెబ్బలు తగలగ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఆర్థిక సాయం నిమిత్తం రూ.5వేలు పంపించగా బిఆర్ఎస్ నాయకులు బాధితుడు లక్ష్మినారాయణకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి మైసలక్ష్మి, పిఎసిఎస్ చైర్మెన్ నేరేళ్ళ మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూతిపెల్లి దామోదర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నూతల లక్ష్మినారాయణ, మాజీ ఎంపిటిసి సింగారపు ఆశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి, నోముల రాజరెడ్డి, మేకల తిరుపతి, అచ్చ మహేష్, బోడ రాజశేఖర్, తొర్తి హరీష్, బొడ రాజశేఖర్, పబ్బ కిరణ్, లింగంపల్లి జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొండపలకల గ్రామ ఎంపీటీసీ గట్టు రజితశ్రీధర్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు సమక్షంలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలోకి విచ్చేసిన ఎంపీటీసీ రజితశ్రీధర్‌కు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సుడా చైర్మన్ జివిఆర్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలకు, నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ రామాంజనేయ, శ్రీనివాస్‌యాదవ్, మండల టీఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, బొల్లం శ్రీనివాస్, జనగం శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన వారితో పాటు కొత్తపల్లి, సర్వపూర్ గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు చొప్ప దండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్యాల వడ్డెర సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు వరికొప్పుల సురేష్, అంజయ్య, వెంకటి, అజయ్, సమ్మయ్య, చందు, సర్వపూర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆది నరేష్, తుడి తిరుపతి లకు మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, నాయకులు ఇమామ్, నక్క అనిల్, మోత్కుల నర్సయ్య, బట్టు గౌతం తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## దుర్గామాత విగ్రహం బహుకరించిన సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని బేగంపేట గ్రామ ప్రజలు,భవాని యూత్ సభ్యుల కోరిక మేరకు ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయకమిటీ వారికి దుర్గామాత విగ్రహాన్ని అందించిన లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్.హిందువులు తమ ఆరాధ్యదైవంగా పూజించే అమ్మవారి నవరాత్రి ఉత్పవాల పురస్కరించుకోని బేగంపేట గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ వద్ద ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు.ఈ సందర్భంగా భవాని యూత్ సభ్యులు మాట్లాడుతూ మతసామరస్యానికి నిదర్శనంగా, కులమతాలకతీతంగా కొన్ని సంవత్సరాలుగా వారికి భవాని మాతా విగ్రహాన్ని బహుకరిస్తున్న లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హామీలు అమలు చేయని ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తొమ్మిది ఏళ్లుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి, రాజుపేట, ముచ్చర్ల గ్రామాలకు చెందిన యువకులు, కుల సంఘాలకు చెందిన పలువురు కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తల్లి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. హామీలతో ప్రజలను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. అధికారంలో ఉండగా ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం, తిరిగి ఎన్నికలు రాగానే హామీలు ఇవ్వడానికి ముందుకు వస్తుందని, మొదట ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలు గ్రహించి మళ్లీ ఒక్కసారి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్‌గౌస్, కొత్తపల్లి, రాజుపేట, ముచ్చర్ల గ్రామశాఖ అధ్యక్షులు మేడా భాస్కర్, దేవరాజు, వెంకటేశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజుగౌడ్, నాయకులు అరుణ్‌రెడ్డి, ఎలుక రాజు, నవీన్ యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా గసిగంటి సంపత్

మానకొండూర్, ప్రభాతవార్త :



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన గసిగంటి సంపత్‌ను నియమించినట్లు డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నా నియామకానికి సహకరించిన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌కు గసిగంటి సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్‌లో యువతకు ప్రాధాన్యం

**- వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు**

రుద్రంగి, ప్రభాత వార్త: బిఆర్ఎస్ పార్టీలోనే యువతకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. శనివారం వేములవాడలోని తన నివాసంలో జడ్పీటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకుల సమక్షంలో మండల యువకులు చందుర్తి మధు, పెద్ది సాయి కుమార్, సిరికొండ యోన, గడ్డం చందు, కాసోజి అరుణ్, పల్లికొండ లక్ష్మణ్, తోకల నాగరాజు, దేశవేణి మనోజ్, దేశవేణి మధులను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం ఒకరికొకరు కలుపుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మెచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నామని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ను భారీ మెజార్టీతో



గెలిపించుకుంటామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, సావణపల్లి నారాయణ, పాల నర్సయ్యలతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీలో ఎంపికైన మల్యాల అగ్ని వీరులకు సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:



అగ్నిపత్ 2023 ద్వారా ఆర్మీలో ఎంపికైన మల్యాల మండలానికి చెందిన ఆరుగురు యువకులను శనివారం తెలంగాణ రాష్ట్ర యువత చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన కీసరి గణేష్ (ఆర్మీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 6 నెలలు శిక్షణ ముగించుకుని విధుల్లో చేరడానికి ఉత్తర్వులు అందుకున్న మేకల గవాస్కర్ (తాటిపల్లి), పల్లవేని రంజిత్ కుమార్(సర్వాపూర్), జాల మహేష్ (మద్దుట్ల) లతో పాటు ఇటీవల అగ్నిపత్ లో ఎంపికైన సుద్దాల శ్రీధర్ (మల్యాల), ఏనుగందుల గగన్ (తాటిపల్లి) మేకల అనిల్ (తకలపల్లి) అగ్నివీరులను తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు కీసరి గణేష్ అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అగ్నివీరులు మాట్లాడుతూ... దేశ సేవ కోసం అగ్నిపత్ లో చేరామని, దేశానికి సేవ చేయడం చాలా అదృష్టమని అన్నారు. కాగా ఆర్మీలో ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న కీసరి గణేష్ అగ్నిపత్ లో చేరేందుకు కృషి చేయడం హర్షనీయమని అన్నారు. కాగా యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా యువకులు దేశ సేవ చేయడానికి ఆర్మీలో చేరాలని, ఇప్పటికే మల్యాల మండలంలో 33 మంది యువకులు సైన్యంలో విధులు నిర్వహిస్తున్నారని ఫౌండేషన్ అధ్యక్షులు కీసరి గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, మేదరి లవన్, జవాజి రాజ్ కుమార్, కరబూజ నర్సయ్య, కొత్తపల్లి ప్రశాంత్, మల్యాల శ్రీను, నీలం రవి, బందారి దేవరాజు, గడుగు గంగ నర్సయ్య, కొమురయ్య, మల్యాల శ్రీను పాల్గొన్నారు.

## అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆరెల్లి రాములు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన ఆరెల్లి రాములు ను కరీంనగర్ జిల్లా కోర్టులోని జిల్లా రెండవ అదనపు కోర్టుకి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆరెల్లి రాములు 1998 నుంచి అడ్వకేట్ వృత్తి నిర్వహిస్తూ కరీంనగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఇప్పుడు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం పట్ల కనగర్తి గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్ వద్ద మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. పొన్నాల లక్ష్మయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి కి సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని, రాబోయే ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చూపిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అంతేకాకుండా మున్నూరు కాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగనం శ్రీనివాస్, జున్ను సురేందర్, బివి రమణ, నిమ్మ గణేష్, మిల్కూరి మల్లారెడ్డి, మరాఠీ సత్తయ్య, నాగుల జగదీశ్వర్, కట్టపల్లి సాగర్, ముకుంద రవి, మంగళి శ్రీనివాస్, చెక్క మోహన్, ఆర్. నారాయణ, పోతాని అశోక్ పాల్గొన్నారు.

## గుంపుల చెక్ పోస్ట్ వద్ద ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుంపుల చెక్ పోస్ట్ వద్ద తనిఖీలో భాగంగా కాల్వశ్రీరాంపూర్ వైపు నుంచి జమ్మికుంట వైపు వెళ్తున్న ఒక కార్ ని ఆపి తనిఖీ చేయగా కారు యజమాని ఎదులాపురం భిక్షపతి తండ్రి రామయ్య (50) అతని వద్ద ఎలాంటి రసీదులు, పత్రాలు లేనటువంటి 3040 గ్రాముల సిల్వర్ ఆర్నమెంట్స్, 58 గ్రాముల గోల్డ్ ఆర్నమెంట్స్ మొత్తం విలువ సుమారు రూ. 5,02,800 విలువ గల ఆభరణాలను పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ పట్టుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకి అప్పగించడం జరిగిందని తెలిపారు.

## ఓదెల మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని యువకులు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేనేత సెల్ అధ్యక్షుడు గుడిసెట్టి బాల్‌రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి పాలనకు నిరుపేదలు బలి అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటిల సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పార్టీలో చాల మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో రావడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాల్‌రాజు, గోనె ఎల్లప్ప, బాలరాజు, యెల్ల లక్ష్మినారాయణ, శివప్రసాద్, మాన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతకమ్మ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో ఎంగిలి పూల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. శనివారం బతుకమ్మ పండుగ బాగంగా తోలిరోజు మహిళలు ఎంగిలి పూల బతుకమ్మను పేర్చారు. గునుగు, తంగేడు పూవు, తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మలను పేర్చి పట్టణంలోని అలయాలు, వార్డు చౌరస్తాలో, మండపల వద్ద బతుకమ్మ ఆడి మానేరు ఒడ్డున మహిళలు పెద ఎత్తున చేరుకోని బతుకమ్మ అట అడి మానేరు నదిలో నిమజ్జనం చేశారు.

## బిజెపిలో చేరిన వారికి సన్మానం..

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



బిజెపిలో మానకొండూర్ మాజీ శాసన సభ్యులు ఆరేపల్లి మోహన్, మాజీ జడ్పిటీసీ ఎద్ల భాగ్య-జోగిరెడ్డిలను తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. తిమ్మాపూర్ మండలంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని చూచించారు. పోరండ్లకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కూడా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారీ, మాజీసర్పంచ్‌సదిరే సత్తయ్య, మాజీ ఎంపీటీసీతోడేంగ కొంరయ్య, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, ఎద్ల సంపత్ రెడ్డి. వరప్రసాద్, చింతల సంపత్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రణవ్‌బాబు.. ?

- మొదటి లిస్టులోనే హుజురాబాద్.. వెల్లడి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో జరగబోయే శాసనసభ సాధారణ ఎన్నికలలో 119 స్థానాలలో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, విశ్లేషకులు, మేధావులు హుజురాబాద్ అసెంబ్లీ స్థానంలో అభ్యర్థుల ఆచూకిపై ఎడతెరపి లేకుండా ఆరా తీస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా విప్ పాడి కౌశిక్‌రెడ్డి పేరు మొదటి లిస్టులోనే ఖరారు కాగా, హుజురాబాద్ శాసనసభ్యుడు, బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తానే స్వయంగా అటు గజ్వేల్‌లోను, ఇటు హుజురాబాద్‌లోను రెండు స్థానాలలో పోటి చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ భారతదేశంలోనే అనంతమైన అతి పెద్ద రాజకీయ పార్టీ, హుజురాబాద్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొమ్మిది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికి రాష్ట్ర కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ మూడు పేర్లను మాత్రమే ఏఐసిసి అధిష్టానానికి పేర్లు పంపినట్లు తెలిసింది. ఈ ముగ్గురిలో నియోజకవర్గంలో జరిగిన సర్వేల ఆధారంగా మాజీ రాజ్యసభ సభ్యుడు దివంగత సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ఒడితల ప్రణవ్‌బాబుకు హుజురాబాద్ స్థానాన్ని ఆదివారం వెల్లడించే తొలి జాబితాలో ప్రణవ్‌బాబు పేరు ఖరారైనట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఇప్పుడు హుజురాబాద్‌లో జరిగే త్రిముఖ పోటీలో ముగ్గురు అతిరథ మహారథులు కావడంతో రేపు జరిగే ఎన్నిక యావత్తు తెలంగాణ రాష్ట్రం హుజురాబాద్ వైపు దృష్టి సారించింది. ఇప్పటికి కేంద్ర సర్వే సంస్థలు ముఖ్యంగా కర్ణాటక నుండి రాష్ట్ర రాజధాని నుండి ప్రతినిత్యం 108 గ్రామాల పరిధిలో మూడు రాజకీయ పార్టీలపై సర్వేల పరంపరం కొనసాగుతుంది. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్‌బాబు వయస్సులో చిన్నవాడు అయినప్పటికి రెండు శాసనసభ ఎన్నికలలో హుస్నాబాద్ స్థానానికి పూర్తి బాధ్యతలు పైన వేసుకుని అక్కడ విజయం సాధించాడు. సింగాపూర్ రాజేశ్వర్‌రావు కుటుంబం ఈ ప్రాంతానికి సుపరిచితమైన కుటుంబం కావడం, ప్రణవ్‌బాబు మాట తీరు.. అనుకువ.. బెనుకువ.. మర్యాద ప్రజల్లో కలిసిపోయే తత్వం శరవేగంగా ఉండడంతో ప్రణవ్‌బాబుకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంత వరకు కాంగ్రెస్ పక్షాన ఎలాంటి ప్రచారం ప్రారంభించనప్పటికి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ఓటర్లు కలవరించడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభాతవార్తకు అందిన సమాచారం మేరకు ధర్మపురి నియోజకవర్గం లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి విజయరమణరావు, కోరుట్ల జువ్వాడి నర్సింగరావు, రామగుండం రాజఠాకూర్, మానకొండూర్ నియోజకవర్గం కవ్వంపల్లి సత్యనారయణల పేర్లు మొదటి లిస్టులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మంథనిలో బిజెపి గెలుపుకు నిదర్శనం చేరికలే

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథనిలో బిజెపి పార్టీ విజయం సాధిస్తుంది దీనికి నిదర్శనం రోజురోజుకు బిజెపి పార్టీలో పెరుగుతున్న చేరికలే నిదర్శనమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలనుండి వివిధ పార్టీలనుండి వచ్చిన మహిళలు బిజెపిలో చేరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గంలో రోజురోజుకు బిజెపి పార్టీ పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మనుగడలేకుండా పోయిందన్నారు. మంథనిలో 40సంవత్సరాల నుండి కాంగ్రెస్, 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ దౌర్జన్యాలను చూసి ప్రజలు విసిగి పోయారని వీరి అసమర్థ పాలనకు చరమగీతం పాడేవిధంగా ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. మహిళలు చైతన్యవంతులై వీరితో పాటు యువకులు కొత్త రాజకీయానికి నాంది పలుకుతారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కొద్దిరోజుల క్రితం అప్పుల బాధతో నెల్లిపల్లి గ్రామంలో దంపతులు ఆత్మహత్య చేసుకుని చనిపోవటం తీవ్ర బాధాకరమన్నారు. ఈ ఘటన మరువకముందే వరంగల్ జిల్లాలో ప్రవళ్లిక అనే నిరుద్యోగి ఉద్యోగ నోటిపికేషన్ వాయిదా వేసినందుకు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని వీరి మరణాలకు బిఆర్ఎస్ ప్రభుత్వమే బాధ్యతవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, పలు మండలాల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పెయ్యల కుమార్, తోట మధూకర్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బోసెల్లి మౌనిక, శంకర్, కండె సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లో పసుపుబోర్డు ఏర్పాటు హామీ ఎంపికి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా...?

- రైతులను మరోసారి మోసం చేసేందుకే ఇప్పుడు పసుపుబోర్డు ప్రకటన
- గత ఎన్నికల్లో ఇచ్చిన ఫ్యాక్టరీ పున:ప్రారంభ హామీ మరిచిన ఎంపి అర్వింద్
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు రోజుల్లో పసుపుబోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎంపి అర్వింద్‌కి ఇప్పుడు పసుపుబోర్డు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నిస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళలో రైతులను మరోసారి మోసం చేసేందుకే ఇప్పుడు ఎంపి అర్వింద్ పసుపుబోర్డు ప్రకటన చేశారని గత ఎన్నికల్లో ముత్యంపేట ఫ్యాక్టరీ పున:ప్రారంభిస్తానని ఇచ్చిన హామీని ఎంపి అర్వింద్ మరిచిపోయాడా అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా తనను గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని అలాగే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చావా లేదా అని బహిరంగంగా ప్రజలకు, రైతులకు నిజామాబాద్ ఎంపి అర్వింద్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లో తీసుకవస్తానన్న పసుపుబోర్డు ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళలలో ఐదు సంవత్సరాలకు కేవలం ప్రకటన తీసుకవచ్చారాని తెలిపారు. కానీ ఇది కాదు రైతులకు కావాల్సింది అని పసుపు మద్దతు ధరతో కూడిన పసుపుబోర్డు అని అది కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ రూ.12వేల మద్దతు ధరతో పాటు పసుపుబోర్డు ఇస్తామని చెప్పారాని కానీ ప్రధాని మోడి, ఎంపి అర్వింద్ ఎంతో ఆర్భాటంగా వచ్చి పసుపుబోర్డు ప్రకటన చేశారాని మరి అదే వేదికపై పసుపుకు మద్దతు ధర చెల్లిస్తామని ఎందుకు చెప్పలేదని ఎంపి అర్వింద్‌ను నిలదీశారు. అలాగే ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తనని ఎంపిగా గెలిపిస్తే ఫ్యాక్టరీని తెరిపిస్తానని లేదంటే ప్రైవేట్ సెక్టర్‌లతో తానే ప్రారంభిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారాని కానీ నేడు ఏడు నియోజకవర్గాలకు తన పార్లమెంట్ పరిధిలో గెలిపిస్తే అప్పుడు ఫ్యాక్టరీని తెరిపిస్తానని ఎంపి అనడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల క్రితం పసుపుబోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదని ఇప్పటికి కూడా రైతులకు పసుపుకు మద్దతు ధర చెల్లిస్తామని ఎందుకు ప్రకటించడం లేదో బహిరంగంగా ప్రజలకు చెప్పాలని మన ప్రాంతంలో పసుపు పంట ఫిబ్రవరిలో మార్కెట్‌కు వస్తుందని పసుపుబోర్డు అని ప్రకటన చేశారాని కానీ ఇప్పటికి కూడా మద్దతు ధర చెల్లిస్తానని మీరు ఎందుకు ఆ ప్రకటన చేయడం లేదని నిలదీశారు. రైతులకు మోసం చేసి మరోమారు అధికారంలోకి రావాలని అర్వింద్ కుట్ర చేస్తున్నాడాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, రైతు నాయకులు షేర్ నర్సారెడ్డి, మెట్‌పల్లి మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గంగోని క్రాంతికుమార్, అధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, బద్దం స్వామిరెడ్డి, ఎల్లాల బాపురెడ్డి, గోరుమంతుల ప్రవీన్‌కుమార్, బాపూజీ, హుస్సాన్, చిరంజీవి, శంకర్, రాములు, అల్లూరి సురేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## భక్తుల కోరిన కోరికలు తీర్చే,

# కొంగు బంగారం కనకదుర్గ మాత

- నేటి నుంచి కనకదుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు - ముస్తాబైన మండపం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అష్ట లక్ష్మి ఆలయ ఆవరణలో కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల కొంగు బంగారంగా విరజిల్లుతోంది. ఆదివారం ఉదయం 8 గంటలకు శోభాయాత్ర బైపాస్ దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై పురవిధులు గుండా జంబిగద్దె, తహశీల్ చౌరస్తా, టవర్ సర్కిల్, రాంబజార్, కృష్ణానగర్, అష్టలక్ష్మి నగర్ మీదుగా అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపానికి చేరుతుంది. గత 6 సంవత్సరాల నుండి ఆలయంలో అమ్మవారిని మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షల కార్యక్రమాలతో నేటి నుండి 15 ఆదివారం నుండి 23 సోమవారం విజయదశమి వరకు తొమ్మిది రోజుల పాటు అల్పాహారం, అన్నప్రసాదంతో పాటు వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నిర్వాహకులు తెలిపారు. వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మహాగణపతి పూజ, మహా కలశస్థాపన, అంకురార్పణ, శైలపుత్రి రూపంలో అమ్మవారు ప్రాణ ప్రతిష్ట, భవానీ దీక్ష స్వీకారం, సోమవారం రుద్రాభిషేకం, పార్థివ లింగార్చన, వసంతోత్సవం, మంగళవారం మాన్యుపశుపథ్, ఆంజనేయ అభిషేకం, హరిద్రా గణపతి, గాజుల అలంకరణ, బుధవారం వంపోపనిషత్ పారాయణ, శాకాంబరీ అలంకరణ, గురువారం లలితా సహస్రనామ పారాయణం, బోనాల పండుగ, దిపోత్సవం, శుక్రవారం విద్యార్థులచే సామూహిక సరస్వతి పూజ, కమలార్చన, సామూహిక కుంకుమార్చన, శనివారం పులంగి సేవ, ఆదివారం కుమారి పూజ, సువాసిని పూజ, బతుకమ్మ పండుగ, చండీ హవనం, సోమవారం విజయదశమి రోజున శమిపూజ, మహాకలశ ఉద్వాసన అనంతరం అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర, ఉత్సవాల కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని సిద్దం చేసినట్లు కనకదుర్గ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.

# టిపిఎస్‌సి బోర్డు రద్దు చేయాలని బిఎస్పి డిమాండ్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. శనివారండా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద రహదారిపై సడక్ బంద్‌ను చేపట్టి బిఎస్పి జిల్లా అధ్యక్షుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిలతో రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడిందని ప్రస్తుత టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ నిరుద్యోగ జెఎసి తలపెట్టిన సడక్ బంద్ కార్యక్రమానికి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బిఎస్పి సంపూర్ణ ప్రకటించిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి వైఫల్యం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారాని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ జిల్లాకు చెందిన నిరుద్యోగి ప్రవలిక గత రాత్రి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిలు, గ్రూప్-1 రద్దులు ఎన్నికల కోడ్ అమలు కారణంగా గ్రూప్-2, డిఎస్సి పరీక్షలు వాయిదాల కారణంగానే తీవ్ర మనస్థాపానికి గురై ప్రవలిక ఆత్మహత్యకు గురైందని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హాత్యేనని దీనికి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మృతురాలి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు భువనగిరి అమర్, బత్తుల లక్ష్మణ్, రాంపల్లి బాలరాజ్, నవీన్, విజయ్, భువన్, ప్రమోద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం

**- ట్రాన్స్ బ్రాచియల్ ఎంబోలెక్టమీ సర్జరీ సక్సెస్ - డాక్టర్ శ్రీకాంత్‌రాజు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పెషంట్స్‌కు మెడిసన్ మితంగా ఇస్తే ఔషదంగా పనిచేస్తుందని, లేకపోతే విషం అవుతుందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వాస్కులర్, ఎండో వాస్కూలర్ సర్జన్, ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్‌రాజు తెలిపారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో గత మూడు దశాబ్దాలుగా వివిధ రకాల వ్యాధులతో వచ్చే పేషంట్స్‌కి నాణ్యమైన అన్ని వసతులతో కూడిన మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం కరీంనగర్ యశోద హస్పిటల్ బ్రాంచ్‌లో డాక్టర్ శ్రీకాంత్ రాజు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే నెలలో వేములవాడకు చెందిన పోతుమంచి విద్యాలత అనే పేషెంట్‌కి హైటెక్ సిటీ హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో ట్రాన్స్ బ్రాంచియల్ ఎంబోలెక్టమి సర్జరీ చేయడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ సక్సెస్ అయిందని, పేషెంట్ ప్రస్తుతం పూర్తిస్థాయిలో తన పనులు చేసుకుంటుందన్నారు. ఎడమచేతికి అక్యూట్ లింబ్ ఇస్కిమియా అనే వ్యాధితో విద్యాలత హాస్పిటల్‌లో జాయిన్ అయిందని, ఆ తర్వాత సర్జరీ చేసి చేతిలో గడ్డ కట్టిన రక్తనాళాలను సరిచేశామన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే అవయవాలు తీసేవేయాల్సిన పరిస్థితులలో నెలకొనడంతో పాటు ప్రాణాలు కోల్పోయే సంఘటనలు కూడా ఉంటాయన్నారు. ముఖ్యంగా ధమనుల్లో రక్తం గడ్డకట్టడం ద్వారా ఈ



వ్యాధి వస్తుందన్నారు. చేతులు, కాళ్ళలో తీవ్రమైన నొప్పి రావడం, బరువు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. 20 నుంచి 40 సంవత్సరాల వయస్సులో ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో పేషంట్స్ అందరికీ మెరుగైన వైద్యం, తక్కువ ఖర్చుతోనే అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రెస్‌మీట్‌లో కరీంనగర్ యశోద హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, పేషెంట్ విద్యాలత పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యం

**- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, నిరుద్యోగ యువత తొందరపడవద్దని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రద్దు చేసిన టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలను కొనసాగిస్తామని కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. టీఎస్పీఎస్సీ వైఫల్యం గ్రూప్ 2 పరీక్షల వాయిదా నిరుద్యోగ యువతీ ప్రవళిక ఆత్మహత్యపై ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్ నిర్వహించాలని నిర్ణయించగా, టీపీసీసీ పిలుపు మేరకు శనివారం కరీంనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సడక్ బంద్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని వాహనాలకు అడ్డంగా కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రధానంగా టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యం వల్ల, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారని, ఈ నేపథ్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు



అసంతృప్తిని వ్యక్తం చేయడానికి, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించగా ఇందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని తెలియజేస్తూ, పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టడం జరిగిందన్నారు. అలాగే అఖిలపక్ష సడక్ బంద్ కార్యక్రమంలో పోలీసులు ప్రవర్తించిన తీరును కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి విక్టర్, గుండేటి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల కవిత, పోచయ్య, సిరాజుద్దీన్, సర్దార్ ధనసింగ్, భారీ, బషీర్, ఉప్పరి అజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాలపై రేవంత్ అనుచిత వ్యాఖ్యలపై మున్నూరు కాపుల ఆగ్రహం

**- కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో దిష్టిబొమ్మ దగ్ధం**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పొన్నాల లక్ష్మయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి మున్నూరు కాపులకు వెంటనే బేషారతుగా క్షమాపణలు చెప్పాలని కరీంనగర్ మున్నూరు కాపు జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ అన్నారు. శనివారం తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ రాజకీయ నాయకులు పొన్నాల లక్ష్మయ్యకు టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కర్ర



రాజశేఖర్, ఏవి రమణ, అనంతుల రమేష్, మడికంటి మారుతి, తోట కోటేశ్వర్, కొట్టే మల్లేశం, సంతోష్ పటేల్, ముప్పిడి సునీల్, పెంట శ్రీను, కొడారి శ్రీపాల్, కొత్త శ్రీధర్, బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు

**- సైకాలజిస్ట్, మెమొరీ ట్రైనర్ సోరుపాక ఐలయ్య**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, మెమొరీ ట్రైనర్ సోరుపాక ఐలయ్య అన్నారు. తెలంగాణ సైకాలజీస్ట్స్ అసోసియేషన్(టీపీఏ) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంని పురస్కరించుకొని శనివారం రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాల



అండ్ డిఫెన్స్ అకాడమీలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషి అనవసర విషయాలపై సుధీర్ఘ ఆలోచన చేస్తూ మానసిక వ్యాధులకు గురవుతున్నాడని అన్నారు. మానసిక సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే ఏ విషయంపై అతిగా ఆలోచించకుండా పుస్తక పఠనం, యోగ మెడిటేషన్ సంగీతం వినాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రా మల్లేశం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా గవర్నర్ గాలిపల్లీ నాగేశ్వర్, ఆలయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేణు మాధవ్, కళాశాల యాజమాన్యం ఎర్రంశెట్టి మునిందర్, సిరిపురం ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ వార్త**

# బాలసదనంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** శనివారం క్రిసియన్ కాలనీలో గల బాసదనంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి పాల్గొని పిల్లలతో కలిసి బతకమ్మ ఆడారు. అనంతరం వారు మాట్లడుతూ..అందరి పిల్లల లాగే వీరు కూడా సంతోషంగా అన్ని పండుగలు జరుపుకొని ఆనందంగా ఉండాలని ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలందరూ కూడా అధికారులతో బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలసదానం సూపరిండెంటెండ్ సంతోషి, కౌన్సిలర్ కీర్తి, శిశు గృహ మేనేజర్ తేజస్వీ, సోషల్ వర్కర్ రాజేష్, ఎఎన్ఎమ్ రమ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ ప్యారిస్ లేన్‌లో నవరాత్రి ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని విద్యానగర్ ప్యారిస్ లేన్‌లో ఆదివారం నుంచి 24వ తేదీ వరకు బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ప్యారిస్ లేన్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు, పోటీలలో నగరవాసులు ఎవరైనా పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ ప్యారిస్ లేన్ తెలుగింటి ఆడపడుచులను, ఉర్రూతలూగించెలా, ఆటపాటలతో మనల్ని అలరించడానికి ఆదివారం సాయంత్రం 5 గంటలకు జబర్దస్త్ టీమ్‌చే పలు వినూత్న వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతిరోజు ఒక వినూత్న పద్ధతిలో పోటీలు జరుపబడతాయన్నారు. బతుకమ్మ సంబరాలలో ప్రతిరోజు విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, కరీంనగర్ వాసులు ఇదే ఆహ్వానంగా భావించి రాగలరని ఒక తెలియజేశారు.

# ఎస్‌విజెసి కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** నగరంలోని ఎస్‌విజెసి బాలికల కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బాలికలు సాంప్రాదాయ దుస్తులు ధరించి రంగు రంగు పూవులతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు, దాండియా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమమ పండుగ అతివలు ఎంతో సతోషంగా రోజుకొక్క తీరు పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ వేడుకలో పాల్గొని, ఆడపడుచులు ఒకరికొకరు సత్తుపిండులు వాయనంగా ఇచ్చుకుంటారని, తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ ఇష్టమైన పండుగ అని, తొమ్మిది రోజుల పండుగ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



# పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

-గూడురులో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. అశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ సంబరాలు తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చక్కగా ముస్తాబై రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరీ దేవిని పూజించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. తండేగు, గునుగు, బంతి, చామంతి, కట్ల, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, మందార, పారిజాతం, కమలం, తామర, గన్నేరు వంటి రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ వేడుకలు చేసుకుంటారు. అందులో భాగంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు గ్రామంలోని మహిళలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు, బియ్యం, పిండి, నూకలు కలిపి ప్రసాదం తయారు చేశారు. సాయంత్రం చిన్న, పెద్ద, అందరూ ప్రతి ఇంటి నుండి బతుకమ్మను తీసుకుని సమీపంలో ఉన్న గుడులలో, చెరువుల వద్ద మహిళలంతా గుమికూడి సమిష్టిగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మలను ఒకచోట పెట్టి, బతుకమ్మల చుట్టూ చిన్న, పెద్దలందరూ కలిసి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చక్కటి పాటలు పాడి, ఆటపాటలతో కోలాటాలు వేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరూ సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతంలో ఆడపడుచులు అత్యంత ఉత్సాహంతో తల్లిగారి ఇంటికి వచ్చి ఎక్కడ ఉన్న పితృ అమవాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించిన సప్త వర్ణాల పుష్పాలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ చిన్ననాటి స్నేహితురాళ్లను కలుసుకుంటూ గడిపే ఈ నవరాత్రులు మహిళ లోకానికి వరం అని కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం (బొమ్మలగుడికి) వందలాది మంది మహిళలు, పిల్లలు, యువతులు రంగుల రంగుల పుష్పాలతో పేర్చిన ఎంగిలపూల బతుకమ్మలను పట్టుకుని వచ్చి ఆలయ ప్రాంగణంలోని శివపార్వతుల ముందు పెట్టి గుంపులు గుంపులుగా బతుకమ్మపాటు పాడుతూ ఆబాల గోపాలాన్ని మరిపించారు. ఈ ఆటలు ఆడుకోవడానికి స్థానిక మున్సిపాలిటీ పాలకవర్గం చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అనేక చోట్ల విద్యుత్ దీపాలతో అన్ని ఏర్పాట్లు చేసారు. ఎంగిల పూల బతుకమ్మ ఆటలలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ పూలను పూజించి.. ప్రకృతిని ఆరాధించే తెలంగాణ బిడ్డల పూల పండుగ.. బతుకమ్మ వేడుకలని, ఈ ఎంగిల పూల బతుకమ్మ అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళలకు జిల్లా



పరిషత్ చైర్ పర్సన్ విజయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మహిళ కౌన్సిలర్లతో పాటు అశేశంగా మహిళలు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. అశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ సంబరాలు తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి. బతుకమ్మలను ఒకచోట పెట్టి, బతుకమ్మల చుట్టూ చిన్న, పెద్దలందరూ కలిసి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ.... బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ చక్కటి పాటలు పాడి, ఆటపాటలతో కోలాటాలు వేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరూ సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద్ సభను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఈ నెల 17న జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండలం లక్ష్మిపూర్ తండాలో ప్రచారం నిర్వహించారు. తండాలో ఇంటింటా తిరిగి కెసిఆర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరయి విజయవంతం చేయాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు కమ్మరి రాజరాం, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్ కోసం ఎల్ఈడి స్క్రీన్‌ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:



ఐసిసి వరల్డ్ కప్ ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ను ప్రజలు మరియు యువత వీక్షించడం కోసం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. ఈ ఎల్ఈడి స్క్రీన్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు సమక్షంలో శనివారం ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ పై ఇండియా వర్సెస్ పాకిస్తాన్ లైవ్ మ్యాచ్ ను అధిక సంఖ్యలో ప్రజలు, యువత వీక్షించారు. ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినందుకు గాను ప్రజలు, యువత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, ఎంపిటిసిలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంపై మహిళల వినూత్న నిరసన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వంపై వ్యతిరేకతను జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో మహిళలు వినూత్నంగా బతుకమ్మ ఆడి,నిరసన వ్యక్తం చేశారు.మహిళలు బతుకమ్మ ఆడే స్థలంలో బతుకమ్మ బావి చుట్టూ,తెలంగాణ చంద్రుడా పితృ అమావాస్యతో మీ పాలనకు బైబై బతుకమ్మతో తెలంగాణ ప్రజల బతుకులు మారాలి అని రాసి బతుకమ్మ ఆడి,నిరసన తెలిపారు.సిఎం కెసిఆర్ పాలనపై ఉన్న తమ వ్యతిరేకతను వినూత్నంగా తెలిపారు.నీళ్లు,నిధులు,నియామకాల కోసం విద్యార్థులు, నిరుద్యోగులు,మహిళలు,సకల జనులు రోడెక్కి,ఆత్మదానాలు,త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంగా సిఎం కెసిఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని,ఈ బతుకమ్మ పండుగతోనైనా సిఎం కెసిఆర్ పాలనకు ముగింపు పలికి,వచ్చే ఏడాది బతుకమ్మ పోరాడి సాధించుకున్న తెలంగాణలో జరుపుకోవాలని,తెలంగాణ ఉద్యమ కాంక్షలు నెరవేరుతాయని,ఆశాభావం వ్యక్తం చేస్తూ,మహిళలు బతుకమ్మ ఆడారు.



# హుజూరాబాద్ వార్త

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రైతుల కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రూ. 24వేలు విరాళం అందజేసిన కేసీఆర్ రాష్ట్ర కార్యదర్శి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య పార్టీ కార్యకర్తల సమావేశం గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఇంటి ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఐలోని సాంబశివ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రూ. 24వేలు విరాళంగా ఇవ్వగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ ఒళ్ళాల చిరంజీవి, పాలకవర్గ సభ్యులు గ్రామశాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, టిఆర్ఎస్ నాయకులు కస్తూరి రాములు, బండి నాగరాజు, ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, అంబాల ప్రభాకర్, కొడేపాక సారంగం, అంబాల రాజు, మ్యాకమల్ల రత్నం, పసరగొండ శ్రీనివాస్, చింతల శ్రీకాంత్ రెడ్డి, యూత్ నాయకులు ఎండి. రహామాన్, బెంబూరి రాజు, పాలకవర్గ సభ్యులు, ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది

**- రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే**
**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది**

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై రోజు రోజుకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన 40 మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువత ముందుండి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలని, మీ ప్రాంత బిడ్డగా మీలో ఒకడిగా నిత్యం మీ కష్ట సుఖాలలో పాల్పంచుకునే వాడిగా ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల సమయంలో పదవుల కోసం మాత్రమే ఈ ప్రాంతానికి వచ్చి ధన బలంతో అధికారాన్ని చేజిక్కించుకోవాలనని చూస్తున్నారని, అలాంటి వారిని ఎలా నమ్ముతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిత్యవసర సరుకులు, రేషన్ ద్వారా 9 రకాల వస్తువులను ఇచ్చే దాన్ని ఇప్పుడు ఈ ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ అది కూడా ఐదు సంవత్సరాల నుంచి ఒక కొత్త రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు 500కి సిలిండర్, ప్రతి నెల 25 వందల రూపాయలు, అదేవిధంగా 4వేల పెన్షన్, వడ్లను 2700 చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల వరకు రుణ మాఫీ కూడా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, మ్యాకల గణేష్, వేల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం, దూది శ్రీనివాస్, బండారి శేకర్, బండారి రాజిరెడ్డి, దారం రామ చంద్రం, ఆల్లూరి రవీందర్ రావు, తర్రే గణేష్, దేవుడు మల్లేశం, దారం నర్సయ్య, ముద్దాల రాము, చిర్రం నరేష్, మల్యాల లడ్డు, నరేష్, జనార్ధన్ తదితరులున్నార

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి 35వ వార్డు కౌన్సెలర్ దేవనంది రమాదేవి ఇంట్లో వార్డు మహిళలతో కలిసి బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని, వేడుకున్నారు. అనంతరం సాయంత్రం ఆట పాటతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు మహిళలతోపాటు వార్డు కౌన్సెలర్ దేవనంది రమాదేవి, 11వ వార్డు కౌన్సెలర్ గాదె మాధవి, 31వ వార్డుల కౌనెసలర్ పైడా పద్మలు



పాల్గొన్నారు.

## బైకుల పేరుతో భవన కార్మికులు మోసపోవద్దు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు (బైకులు) వస్తున్నాయని దరఖాస్తుల పేరుతో కొందరు కార్మికులను మోసం చేస్తున్నారని, ఎవరూ మోసపోవద్దని, అదంతా తప్పుడు సమాచారమని భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి తెలిపారు. పెద్దపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఒక్కో దరఖాస్తుకు 100 నుంచి 200 వసూలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి అప్లికేషన్ పెట్టుకోమని ఎటువంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. అప్లికేషన్ కోసం డబ్బులు అడిగితే తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు క్యాదాసి శ్రీనివాస్, తాటిపాముల నర్సయ్య, జనరల్ సెక్రటరీ కుక్క మల్లేష్, కార్యదర్శి మేకల శ్రీకాంత్, సంతోష్, గుర్రం తిరుపతి, నాయకులు సబ్బు సతీష్, మొలుమూరి సంతోష్ తదితరులున్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు దుస్తుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎంఎస్ సంస్థాపకుడు దత్తో పంత్ టెంగ్డే వర్ధంతి సందర్భంగా బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గోదావరి ఖనిలోని బిఎంఎస్ కార్యాలయంలో శనివారం సింగరేణి క్యాంటీన్లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు దుస్తులను యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎంఎస్ దేశంలో బలమైన కార్మిక సంఘంగా ఏర్పడిందని అన్నారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్, ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్, పల్లె శ్రీనివాస్, గాజుల వెంకటస్వామి, సల్వాజీ మనోహర్ రావు, బండారి శ్యాం సుందర్, సన్మాన గ్రహీతలు కుక్ ప్రసాద్, ఓదెలు, సహాయకులు చెన్నూరు క్రిష్ణమూర్తి, రాజేశ్వరీ, స్వప్న, సందీప్, విజేందర్, నవీన్, కార్యాలయ అటెండెంట్ అబ్బాస్ అలీ తదితరులున్నారు.

## గాయత్రిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు గునుగు, తంగేడు, బంతి మొదలగు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలకి లయ బద్ధంగా ఆడి పాడారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ బతుకమ్మ పండుగ విశిష్టతను దుర్గా దేవిని పూజించే విధానం, పాల పిట్ట, జమ్మి చెట్టు ప్రత్యేకతను వివరిస్తూ, అంతరించి పోతున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచాలనే ఆలోచనతో ఈ బతుకమ్మ వేడుకలు తమ పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కేరింతల మధ్య కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో తిరిగి చేరిన ఎదునూరి రామస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన టిబిజికెఎస్ మాజీ నాయకులు ఎదునూరి రామస్వామి తిరిగి బిఆర్ ఎస్‌లో చేరారు. ఈ మేరకు శనివారం 43వ డివిజన్‌లో మెతుకు దేవ రాజ్ ఆధ్వర్యంలో ఆయన బిఆర్ఎస్ కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు నారాయణదాసు మారుతి, చిట్టవేన వేణు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో యూత్ నాయకుడు కలవేన సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చి అన్ని కులాల అభివృద్ధికి పాటు పడారని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని అన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికలలో పెద్దపల్లి నుంచి మూడోసారి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని, ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పారుపల్లి గణపతి, రమేష్, గోపి, శ్రీనివాస్, సంపత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను కలిశారు. ఎమ్మెల్యే ఆయనను ఆత్మీయంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బడుగు, బలహీన మైనారిటీ వర్గాల కోసం పాటు పడుతా

**- ఎండి.ముస్తాఖ్ వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల కోసం తనవంతు పాటు పడుతానని, వైఎస్ఆర్ టిపి పెద్దపల్లి అసెంబ్లీ టికెట్ కోసం అభ్యర్థిస్తున్నట్లు ఎండి.ముస్తాఖ్ పేర్కొన్నారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణ వైఎస్ఆర్ టిపి కార్యాలయంలో తెలంగాణ ఇన్‌ఛార్జి లింగారెడ్డిని కలిసి పెద్దపల్లి అసెంబ్లీ సీటు తనకు కేటాయించాలని వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో సమ న్యాయం జరగడానికి వైఎస్ఆర్ టిపి అధికారంలోకి తేవడానికి తన వంతు కృషి చేస్తానని కోరారు.

# శరన్నవరాత్రుల మహోత్సవానికి ముస్తాబైన జ్ఞాన సరస్వతి ఆలయం

- బాసర తరహాలో పూజా కార్యక్రమాలు
- ఈనెల 20న సామూహిక అక్షరాభ్యాసాలు
- రోజువారిగా అమ్మవారి దివ్యాలంకారాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నెలకొన్న జ్ఞాన సరస్వతి ఆలయం శరన్నవరాత్రులకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయ విగ్రహ ప్రతిష్ఠ అయిన తర్వాత మొదటిసారి ఆలయంలో శరన్నవారాత్రుల మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి మాత ప్రధాన ఆలయంగా ఉప ఆలయాలుగా లక్ష్మీదేవి, లలితాదేవిలను నిర్మించగా ఆలయ ప్రాంగణంలో వినాయక మండపం, పంచముఖ ఆంజనేయస్వామి మండపం, మానసదేవి లను నిర్మించారు. జ్ఞాన సరస్వతి మాత ఈ ప్రదేశంలో స్వయంబుగా నెలకొనడంతో చాలామంది భక్తులకు ఈ ఆలయం కొంగుబంగారంగా నిలుస్తుంది. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయంలో వారి సేవలను అందించడంతోపాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలలో కూడా వారి సేవలను అందిస్తున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా బాసర దేవాలయంలో ఏ విధంగా పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారో అదే తరహాలో ఈ ఆలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 15న శైలపుత్రి అలంకారం, 16న బ్రహ్మచారిని అలంకారం, 17న చంద్రగంట అలంకారం, 18న కుష్మాండా అలంకారం, 19న స్కందమాత అలంకారం, 20న కాత్యాయని అలంకారం, 21న కళారాత్రి అలంకారం, 22న మహాగౌరి అలంకారం, 23న సిద్దిదాత్రి అలంకారములతో అమ్మవార్లను అలంకరించి రోజువారి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 20న జ్ఞాన సరస్వతి అమ్మవారి మూల నక్షత్రం ఉన్నందున సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి సామూహిక అక్షరాభ్యాసాలకు భక్తులు తరలిరావాలని కోరారు. నవరాత్రులలో భాగంగా రోజు సాయంత్రం పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తామని తెలిపారు.

# అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలి

- రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన గ్రామస్తులు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ ప్రజలు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. స్థానిక ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ హజరై మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం చొప్పదండి మండలం నుండి రామడుగు మండల వరకు డాంబర్ రోడ్డు మంజూరైనది ఐదు సంవత్సరాల నుండి కొంతమేరకు పూర్తి చేసి మధ్యలో గుమ్లాపూర్ గ్రామంలో పూర్తికాక అసంపూర్తిగా మధ్యలోనే వదలి వేశారని అన్నారు. అలా చేయడంతో కంకర దుమ్ము చుట్టు పక్కల జీవిస్తున్న ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు. కొంతమందికి ఊపిరి తిత్తులు, మూత్రపిండాల వ్యాదులతో బాదపడు తున్నారనిఅన్నారు. తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్యపై గతంలో ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఇంతవరకు పూర్తి కాకపోవడం చాలా బాధకరమని అన్నారు. తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని



కోరారు. ఈ కార్యక్రమంలో మండల లక్ష్మయ్య, కాసేవేని కొమురయ్య, శ్రీనివాస్, మండల తిరుపతి, గడుగు రాజనర్సు, పొలసాని సత్యం రావు, గండికోట నవీన్, బాలరాజు పాల్గొన్నారు.

# విద్యార్థిని ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

- అవినీతి అక్రమాలకు చిరునామాగా మారిన టీఎస్‌పిఎస్‌సి
- టిపిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి

గంగాధర ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లో గ్రూప్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం బాదాకరమని ప్రవళికది ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి కూడా డిఎస్సీ గ్రూప్స్ ఉద్యోగ పరీక్షలు నిర్వహించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నది. నేడు ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నది విద్యార్థులేనని అన్నారు. నీళ్ల నిధులు నియామకాల్లో తెలంగాణ ప్రాంతానికి జరుగు తున్న అన్యాయంతోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగిందని అన్నారు. లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్నారన్నారు. ఎన్నికలు ఉన్నాయని తెలిసి కూడా ఉద్యోగ పరీక్షలు వాయిదా వేస్తూ నిరుద్యోగ ఆశయాలను సిఎం కెసిఆర్ నీరుగార్చారని ఏద్దేవా చేశారు. టిఎస్‌పిఎస్‌సి అక్రమాలకు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, ఏ పరీక్షను సరిగా నిర్వహించకుండా టిఎస్‌పిఎస్‌సి సభ్యులు వ్యవహరించాలని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు, బోయినిపల్లి మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, వన్నెల రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, వీరేశం, సుధీర్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గురుకుల విద్యార్థి నేహ ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల కళాశాల గురుకుల విద్యార్థి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో పాల్గొని జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో అన్ని గురుకులాల నుండి అత్యంత ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి మళ్లీ అ విద్యార్థులతో హైద్రాబాద్‌లో ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించి అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేయగా చొప్పదండిగురుకుల పాఠశాలకు చెందిన తూముల నేహ అత్యంత ప్రతిభ కనబర్చి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్



ఎల్ స్వాతి పేరెంట్స్ కమిటి సభ్యులు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. తూముల నేహకు అత్యున్నత శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, శారద యశోదలను ప్రత్యేకంగా అభినందించారు. గురుకులం నుండి క్రీడాకారులను జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం హర్షనియమని అన్నారు.

# పేద కుటుంబాలకు చేయూతనిస్తున్న పంజాల ఆంజనేయులు

గంగాధర ప్రభాతవార్త:

గ్రామంలో పేద కుటుంబాలకు చేయూతనిస్తూ ఆదుకుంటూ ఆదర్శంగా పంజాల ఆంజేయులు నిలుస్తున్నాడు. ఈమేరకు గంగాధర మండలంనాగిరెడ్డిపూర్ గ్రామ సర్పంచ్ అయిన పంజాల లక్ష్మి కుమారుడు పంజాల ఆంజనేయులు సమాజ సేవలో భాగంగా గ్రామంలో మరణించిన మృతుని కుటుంబానికి తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందిస్తూ ప్రజల మన్ననలను అందుకుంటున్నారు. ప్రజా సేవలో బాగస్వామ్యం అవుతూ ఇబ్బందులను గుర్తిస్తూ సహాయం అందిస్తున్నారు. గ్రామంలో ఇటీవల మోడి లచ్చయ్య తల్లి మరణించగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. మరణించిన వ్యక్తి కుటుంబాలు ఊరట ఇచ్చేందుకు ఈ కార్యక్రమం చెపట్టినట్లు పేర్కొన్నారు. వీరివెంట వార్డు సభ్యులు ఉన్నారు.



# చొప్పదండి వార్త



## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల ఆద్వర్యంలో ఉదయం ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనాధిగా సంప్రదాయ బద్దంగా వస్తున్న బతుకమ్మ పాటలను పాడి బతుకమ్మ చరిత్రను చాటారు. అనంతరం ఆలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు.

## ఘనంగా కల్లెం మల్లారెడ్డి 17వ వర్ధంతి

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో కల్లెం మల్లారెడ్డి 17వ వర్ధంతిని వెల్మ మల్లారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి హజరై మాట్లాడుతూ స్వర్గీయ మల్లారెడ్డి 1952 సంవత్సరంలో 10 మంది సభ్యులతో తలా ఒక 10 రూపాయల వాటాదనంతో సంఘాన్ని ఏర్పాటు చేసి ఎంతో నీతి నిజాయితీలతో రైతులకు సేవలందించి ప్రస్తుతం 9 గ్రామాల్లో వేల మందికి సేవలు అందుతున్నాయంటే సంఘం అనే బీజాన్ని నాటిన కల్లెం మల్లారెడ్డి దీనికి కారణమని అన్నారు. వర్ధంతి సందర్భంగా కొల్పోయిన అనాధ బాలుడు కొమ్ము నవదీప్‌కు సంఘం తరుపున ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. మల్లారెడ్డి కుమారులు రెండువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 2021-22 సంవత్సరంలో చేసిన కృషి ఫలితంగా నాబ్‌స్కాబ్ ప్రథమ బహుమతి వచ్చినందున పాలక వర్గం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, లంలబు రాజిరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, మంగళరావు మల్లారెడ్డి, సత్తు నర్సయ్య, కొన్న తిరుపతిరెడ్డి, బండారి కొమురయ్య, రెవెల్లి బాలయ్య, దుర్గం పద్మ, మాజీ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సిఇఒ కల్లెం తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులు కల్లెం ప్రభాకర్ రెడ్డి, కల్లెం సుభాష్ రెడ్డి, కల్లెం సంజీవరెడ్డి, సోమ మల్లారెడ్డి, సిబ్బంది, సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌కు ముస్లిం మైనారిటీలంటే ఎనలేని ప్రేమ

- ముస్లింల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టింది
- నియోజక వర్గంలోని ముస్లిందరూ ఏకమై ఒక్కసారి అవకాశం ఇస్తే సమస్యలన్ని పరిష్కరిస్తా
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడల లక్ష్మీనర్సింహ రావు



వేములవాడ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్‌కు ముస్లిం మైనారిటీలు అంటే ఎనలేని ప్రేమని, వారి సంక్షేమం కోసం ఇప్పటికే ఎనో న పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ పాలన కొనసాగుతుందని, అందుకే సిఎం కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి న అవసరం ఉందని అన్నారు. వేములవాడ పట్టణంలో షాదీ ముబారక్ పథకంతో సుమారు 350 మంది ఆడబిడ్డలకు లబ్ధి చేకూరిందని, 45 మందికి మైనారిటీ బంధు రావాల్సి ఉన్న ఎన్నికల నేపథ్యంలో రాలేకపోయిందని, అది తప్పకుండా వస్తుందని అన్నారు. వేములవాడ పట్టణ ముస్లిం ప్రధాన సమస్యలైన షాదీఖానా నిర్మాణం, గురుకుల పాఠశాల అభివృద్ధి తప్పకుండా చేసి చూపిస్తానని, నియోజక వర్గంలో ఉన్న ముస్లిందరూ ఏకమై కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపిస్తే ముస్లిం మైనారిటీల సమస్యలన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు అక్రంతోపాటు మరికొంత మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి చల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి చల్మెడను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు యాచమనేని శ్రీనివాస రావు, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచంద్రం, మారం కుమార్, ఇప్పపూల అజయ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి, గజానంద రావు, పీర్ మహమ్మద్, రామ తీర్థపు రాజు, సలీం, బాబున్, కట్కూరి శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, గుడూరి మధు, కందుల క్రాంతి, ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం, మసీద్ అధ్యక్షులు మహమ్మద్ బషీర్, అబ్దుల్ రజక్, మహమ్మద్ ఖరీం, మహమ్మద్ మున్నా, మైనారిటీ నాయకులు అంజద్ పాషా, ఇఫ్తేఖార్ హుస్సేన్, గౌస్ బాబా, మహమ్మద్ రఫీ, మహమ్మద్ సలీం, షేక్ అహ్మద్, షరీఫ్, సయ్యద్ అతిఖ్, ముస్లిం సోదరులున్నారు.

# రేవంత్ రెడ్డి తన హోదాను మరిచి పోయి మాట్లాడటం దారుణం

- అహంకార భావంతో బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని నిందించడం సరైంది కాదు
- రేవంత్ వ్యాఖ్యలు రాజకీయ వ్యవస్థకే మాయని మచ్చ
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



వేములవాడ, ప్రభాతవార్త.

టిపిసిసి అధ్యక్షుడి హోదాలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి తన హోదాను మరిచిపోయి టిపిసిసి మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్యపై చేసిన వ్యాఖ్యలు దారుణమని, ఆయన వ్యాఖ్యలు రాజకీయ వ్యవస్థకే మాయని మచ్చల ఉన్నాయని వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ డబ్బులు సంపాదించాలనే ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన రేవంత్, బలహీన వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, రాజకీయ మేధావి, విద్యా వేత్త అయిన పొన్నాలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు ఆయన అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని, జాతీయ పార్టీకి ర్యాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ తన స్థాయిని మరిచి, పెద్ద మనిషిపై అందులోనూ మాజీ టిపిసిసి అధ్యక్షుడిగా సేవ చేసిన వ్యక్తిపై ఆరోపణలు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. అసలు టిపిసిసి అధ్యక్ష పదవీకి రేవంత్ అర్హుడే కాదని, అధ్యక్ష కుర్చీలో కూర్చునే అర్హత రేవంత్‌కు లేదని ఎద్దేవ చేశారు. రేవంత్ వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సెలర్లు యాచమనేని శ్రీనివాస రావు, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, నాయకులు రాఘవ రెడ్డి, ఆనందం, వెంకటేశ్వర రావు, కట్కూరి శ్రీనివాస్, సలీం, రాజేశం, మైలారం రాము తదితరులున్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దొష్టిబొమ్మ దగ్ధం

వేములవాడ, ప్రభాతవార్త.



పొన్నాల లక్ష్మయ్యపై పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌదరిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వెంటనే పొన్నాల లక్ష్మయ్యకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో వివిధ హోదాల్లో పని చేసిన పొన్నాలపై రేవంత్ వ్యాఖ్యలు బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు అజయ్, రామతీర్థపు రాజు తదితరులున్నారు.

## వేములవాడ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే మార్కెట్‌లో మహిళలు తంగేడు పువ్వు, గునుకపువ్వు తీసుకొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం సంప్రదాయ దుస్తుల్లో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలతో ర్యాలీగా చేరుకున్న ఆడ బిడ్డలు ఒక చోటు చేరి కోలాటాలు, బతుకమ్మ పాటలతో అలరించారు. రాత్రి వరకు ఆటలు ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం ముత్తయిదువులు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని తిరిగి ఇండ్లకు చేరుకున్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ పాలక వర్గం ఘనంగా ఏర్పాట్లు చేశాయి.



# వేములవాడ వార్త

## బిఆర్ఎస్‌లోకి పెరుగుతున్న చేరికలు

వేములవాడ, ప్రభాతవార్త.



మరోసారి అధికారమే లక్ష్యంగా సిఎం కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా దూసుకు వస్తున్న అధికార బిఆర్ఎస్ పార్టీలోకి రోజు రోజుకు చేరికలు పెరుగుతున్నాయి. ఇప్పటికే నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు సమక్షంలో వేలాది మంది యువకులు, మహిళలు పార్టీలో చేరగా, తాజాగా శనివారం రోజున కథలాపూర్ మండలం భూషణ్‌రావు పేట గ్రామానికి చెందిన 50 మంది యువకులు, రుద్రంగి మండలానికి చెందిన 20 మంది, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మీనర్సింహ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా పార్టీలో నూతనంగా చేరిన యువకులు పని చేయాలని పిలుపునిచ్చారు.

## మల్కపేట రిజర్వాయర్‌కు కర్రోల్ల నర్సయ్య పేరు పెట్టాలి

- సిపిఐ నాయకుల డిమాండ్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేములవాడ నియోజక వర్గం కడారి రాములు మల్కపేట రిజర్వాయర్‌కు కర్రోళ్ళ నర్సయ్య పేరు పెట్టాలని, లేకుంటే కెసిఆర్ సిరిసిల్ల పర్యటన అడ్డుకుంటామని సిపిఐ కార్యకర్తలు డిమాండ్ చేశారు. వేములవాడ నియోజక వర్గం ఏమీ అభివృద్ధి జరిగిందని, డబుల్ బెడ్ రూం లేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని, బిసి బంధు ఎంత మందికి ఇచ్చారని, దళిత బంధు ఎంత మందికి నిరుపేద కుటుంబాలకు వచ్చాయని కడారి రాములు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఐ పట్టణ నాయకులు కోరపు శ్రీను, పెంట గణేష్, కుమ్మరి దుర్గయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో బతుకమ్మను మహిళలు అందంగా పేర్చారు. సాయంత్రం వేళ పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసి, ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, ఆట ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు.



# చివరి భూములకు నీరందించి, పంటలను కాపాడాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలోని మిర్యాలగూడ మండలం ముల్కలకాలువ మేజర్‌ను శనివారం కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల నుండి సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేసినప్పటికీ అరకొర నీటి విడుదలతో కాలువ చివరి భూములకు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు అధిక క్యూసెక్కుల నీటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వారి వెంట టిపిసిసి సభ్యులు చిరుమర్రి



కృష్ణయ్య,మండలపార్టీ అధ్యక్షులు బసవయ్య, కందుల నర్సింహారెడ్డిలున్నారు.

# మన తెలంగాణ బతుకమ్మ వీడియో సాంగ్ రిలీజ్

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కెక్కర్ల విశ్వరాం గౌడ్ రచయిత, డైరెక్టర్ రూపొందించిన మన తెలంగాణ బతుకమ్మ వీడియో సాంగ్‌ను విలేజ్ స్టార్స్ అనే యూట్యూబ్ ఛానల్‌లో శనివారం విడుదల చేశారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో ఈ వీడియో సాంగ్‌ను చిత్రీకరించినట్లు రచయిత, డైరెక్టర్ కెక్కర్ల విశ్వరాం గౌడ్ తెలిపారు. య్యూట్యూబ్‌లో ఈ సాంగ్‌ను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో సాంగ్‌కు సింగర్స్ పిట్టల రమేష్, శ్రీలత గానం అందించారని, గుర్రం క్రిష్ణవేణి కోరస్ అందించారని, రమేష్ సంగీతం సమకూర్చగా తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను ఉట్టిపడేలా ఈ వీడియో సాంగ్ చిత్రీకరించడం జరిగిందని తెలిపారు. సహకరించిన పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఈ సందర్భంగా విశ్వరాం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మనతెలంగాణ బతుకమ్మ వీడియో సాంగ్‌ను ఇప్పటికే అనేక మంది ఆదరించారని, రానున్నరోజుల్లో మరింత ఆదరించి ట్రెండ్‌లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నిరుద్యోగులారా ఆత్మహత్యలు చేసుకోకండి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



ఉద్యోగం రాదేమో నన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రవళిక మృతి బాధకరమైన విషయమని, తమను పూర్తిగా కలచివేసిందని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మబలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందన్నారు. పరీక్షలన్నీ వాయిదా వేస్తూ కెసిఆర్ సర్కార్ నిరుద్యోగుల జీవితాలతో అటలాడుకుంటుందన్నారు. ఇకపై రాష్ట్రంలో నిరుద్యోగులు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నిరుద్యోగులందరికి మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి,గంధం రామకృష్ణ, మోయిజ్, బెజ్జం సాయి, పొలగాని వెంకటేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, అఖ్తల్లా, శరత్, ఇమ్రాన్, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి విడుదల పొడిగించాలి

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



వర్షాలు కురవక ఎండిపోతున్న పొలాలు కాపాడేందుకు ప్రభుత్వం ఎడమకాలువ నీటి విడుదల పొడిగించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సరిగా వర్షాలు రాక సాగర్ డ్యాం నిండలేదని, దీంతో సాగర్ ఆయకట్టు నీరు విడుదల చేయలేదన్నారు. బోర్లు బావుల కింద నాట్లు వేసిన రైతులకు వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టం వస్తుందన్నారు. వరి పొలాలు పొట్ట దశకు వచ్చినందున డెడ్‌స్టోరేజ్ ఉన్నప్పటికీ సిఎం కెసిఆర్ స్పందించి మరో పది రోజుల పాటు నీటి విడుదల పెంచాలని కోరారు. అధికారులు నిరవదికంగా 20 రోజులు నీటి విడుదల చేసి వరి పంటలు కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు గొంగిడి సైదిరెడ్డి, గోవిందర్‌రెడ్డి, మన్నెం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ముఖ్య అనుచరులతో అత్యవసర సమావేశం

రామగిరి-(ప్రభాతవార్త)

బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు,మంథని నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రేండ్ల సనత్ కుమార్ మంథని నియోజకవర్గం లోని సీనియర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,ముఖ్య అనుచ రులు, అంతరంగికులతో తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా రేండ్ల సనత్ మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ ను దృష్టి లో పెట్టుకొని నియోజకవర్గ అభివృద్ధి,నమ్ముకున్న నాయకులకోసం అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకొని త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రేండ్ల సనత్ మంచి ఆలోచన విధానం కలిగిన వ్యక్తి,నమ్ముకున్న నాయకుల మేలు కోసం పరితపిస్తాడు కాబట్టి వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం బతుకమ్మ వేడుకలను మహిళలు శాస్త్రోక్తంగా ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి అచార సంప్రదాయాలు అద్దం పట్టే బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.పెత్తర అమావాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మలను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, ఈదులగూడెం,హౌజింగ్‌బోర్డు, ఇందిరమ్మకాలనీ, బంగారుగడ్డ, ఎన్ఎస్‌పి క్యాంపు, వాడవాడలా పేర్చిన మహిళలు ఆట పాటలతో సందడి చేశారు. కోలాటలు, ఊయ్యాల పాటలతో బతుకమ్మని కొలుస్తూ తమతో పాటు పిల్లా పాపలను చల్లంగా చూడాలని కోరుతూ సమీపంలో ఉన్న చెరువు కుంటల్లో నిమజ్జనం చేశారు.అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున కళాశాల మైదానంలో మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ కుర్రా చైతన్యకోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి చిరంజీవి,శేషాద్రి, ఇస్మాయిల్, నవీన్, దయాకర్‌రెడ్డి, అండాలు, అన్నపూర్ణ, పద్మ, స్వాతి, సోమేశ్వరి, నిర్మల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బంగారుబాబుకు డాక్టరేట్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

దామరచర్ల మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన అలంపల్లి బంగారుబాబు డాక్టరేట్ అం దుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఎకె దుర్గాభవాని ప ర్యవేక్షణలో నానో పదార్థాల తయారీ,వాటి అను వర్తనాల మీద చేసిన పరి శోధ నలకు గాను డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేశారు.



బంగా రుబాబు గత 13 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో రసాయనశాస్త్ర అధ్యాపకునిగా బోధనా రంగంలో రాణిస్తున్నారు. ఈయన ప్రస్తుతం కర్నూలులోని సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.పరిశోధన రంగంలో పిహెచ్.డి.పట్టా పొందడం మిత్రులు ఎస్ఐ బాబు, కానిస్టేబుళ్లు సంద్రాల సైదులు, నాగరాజు, బ్యాంక్‌మేనేజర్ పరమేష్, లెక్చరర్ ప్రశాంత్, రాజేందర్, నరేష్, వేణు, వెంకటేశ్వర్లు, బాలు తదితరులు అభినందించారు.

## నాటిన ప్రతి మొక్కను బ్రతికించండి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన ప్రతి మొక్కకు నీరు పోసి బతికించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. నీరు పోసి మొక్కను బతికించండి...ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ శనివారం నేరేడుచర్ల మున్సిపాల్టీ నుంచి ప్రధాన కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మొక్కలను పెంచడంతోపాటు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపాల్టీ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజు, మాలోతు దశరథనాయక్, కోలా సైదులుముదిరాజ్, మారం శ్రీనివాస్‌లు కోరారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ, నాగార్జునసాగర్,హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పోటీ చేయనున్న అభ్యర్థులు అయా నియోజకవర్గాల్లో ప్రజలు కోరుకుంటున్న జిల్లా ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిల్లా ఏర్పాటు విషయమై ఏళ్లతరబడి ఉద్యమం చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.జిల్లా ఏర్పాటు విషయమై అయా పార్టీల అధిష్టానాలతో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు. లేని పక్షంలో ప్రధాన పార్టీలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చిరించారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు జయరాజు, నగేష్,దుర్గయ్య, అంజయ్య, సైదానాయక్, శ్రీనివాస్, సైదులు, నీలా మోహన్‌రావు, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి మంథనిలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మంథని - ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నేటి నుండి మంథనిలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 15 ఆదివారం నుండి 23 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించబడుతాయి. అమ్మవారిని 9రోజుల పాటు వివిధ దేవతాస్వరూపాలో ల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆధ్యాత్మికతను మానవుడు పెంపొందించుకోవటానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయి. ఈ నవరాత్రి దీక్షలు చేపట్టిన వారికి అమ్మవారి సచ్చిదానందాన్ని ప్రసాదిస్తుంది. అదేవిధంగా అజ్ఞానానికి మూలం దాని నుండి బయట పడటానికి నవరాత్రి ఉత్సవాలో ల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మనిషి ఆత్మజ్ఞానాన్ని సంపాదించు కోగలుగుతాడు.

**మంథని మహలక్ష్మి ఆలయంలో నవరాత్రి వైభవం**

మంథని పట్టణంలోని శ్రీ మహలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. తొమ్మిది రోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఒడినింపుకోవటంతో ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరిరోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతివాడలో ఉట్టికొట్టి గోపాలకాల్వలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అదేవిధంగా 9రోజుల పాటు నిరంతరం భజన ఎక్కాహం,సామూహిక భజన కార్యక్రమం పాలీల వారిగా



నిర్వహిస్తారు. 9రోజుల పాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఆదివారం అఖండ దీపారాధనతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి అక్టోబర్ 21న చక్రిభజన, పవలింపు సేవా ఆశీర్వచన కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయం చైర్మన్ మార్కా చంద్రకళ రమేష్, డైరక్టర్లు పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య, బత్తుల విజయలక్ష్మి, నీలం రమేష్, కాయితోజు సమ్మయ్య, బడికెల శ్రీనివాస్, కొత్త బాలయ్య దేవాలయం ఈవో రాజ్‌కుమార్ కోరారు.

# కాంగ్రెస్‌లో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామానికి సుమారు 50 మంది బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నివాసంలో కాంగ్రెస్ యువనాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఖమ్మంపల్లి గ్రామ అధ్యక్షుడు బగ్గని మొగిలి, ఉపాధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల జనరల్ సెక్రటరీ కొలిపాక శంకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పందుల రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు బగ్గని శ్రీనివాస్, వరుష ఓదెలు, వర్ల సాయిలు, రాజ సమ్మయ్య, తీర్థాల సురేందర్, అల్లం స్వామి, జంబోజు శ్రీను, పెద్ది లక్ష్మయ్య, మేకల లక్ష్మి రాజ్యం, మంథని సంపత్ తదితరులున్నారు.

# నిరుద్యోగి ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వహత్యనే

## బిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఉసురు తాకుతుంది

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వాకంతో వరంగల్ జిల్లాలో ప్రవల్లిక అనే నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుందని ఈ మరణానికి కారణం ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, పట్టణ ఇంచార్జీ సబ్బని సంతోష్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ల నిధులు నియామకాలు అని చెప్పి నిరుద్యోగుల ప్రాణాలతో ఆటలాడుకుంటుందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులందరు బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేస్తారని వారు పేర్కొన్నారు.గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించిన అనంతరం వాటిని రద్దు చేశారని దీనితో లక్షల మంది నిరుద్యోగులు అయోమయంలో పడిపోయారన్నారు. అదేవిధంగా గ్రూప్ 2 నోటిఫికేషన్ వేసి ఎన్నికలు ఉన్నాయని వాటిని వాయిదా వేశారని దీనితో తీవ్ర మనస్తాపానికి గురైన నిరుద్యోగి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి నిర్లక్ష్యంతో నేడు లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగం కోసం హైదరాబాద్‌లో ఉండి లక్షలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకుంటే తీరా పరీక్షలు రాసిన తరవాత వాటిని రద్దు చేస్తే నిరుద్యోగులు ఏమిచేస్తారన్నారు. ఉద్యోగాలు రాక వయసు పెరిగి నిరుద్యోగులు తాగుడుకు బానిసలుగా మారుతున్నారని వారు ఆరోపించారు.



ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగు గోస తగులుతుందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాలుగా మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన విధంగా బుద్ధిచెపుతామని మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ జెండా ఎగురవేసేవిధంగా నిరుద్యోగులు అండగా ఉంటారని వారు అన్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్,, బిఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగ సమస్య సాధనకోసం ఒక్క పరిశ్రమను కూడ ఇక్కడికి తీసుకురాలేదన్నారు. బిజెపి పార్టీ జెండా ఇక్కడ జెండా ఎగురవేసిన తరువాత నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమలు తీసుకవస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రాల ఇంఛార్జీ చిలువేరి సతీష్, నాయకులు బూడిద రాజు, బోసెల్లి మౌనిక,ఎడ్ల సాగర్, దాసరి శ్రవణ్, చిదురాల మధూకర్‌రెడ్డి, బోయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఎంగిలి పూల బతుకమ్మ సందడి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ సందడి సంబురాలు మొదలయ్యాయి. మహాలయ అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మ పేర్చి, మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. గ్రామాల్లోని వాడవాడల్లో, ప్రధాన కూడళ్లలో మహిళలు పేర్చిన బతుకమ్మలు ఒక చోటకు చేర్చి ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. అంతేగాకుండా బతుకమ్మ... బతుకమ్మ... ఉయ్యాలో... నీ బిడ్డ పేరిమి ఉయ్యాలో... అంటూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా ఆట పాటలు ఆడారు. అనంతరం ఎంగిలి పూల బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద నిమజ్జనం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో శనివారం మండలంలోని అంకంపల్లి గ్రామంలో పాదయాత్ర చేసి,కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాలను ఆయా గ్రామ ప్రజలందరికీ ఆయన వివరించారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులు,కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15,000,వ్యవసాయ కూలీలకు రూ.12,000,వరి పంటలు రూ.500 బోనస్ అందించి ప్రతి రైతుకు



ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,కాల్వశ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,గ్రామ మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగకు రూ.15వేల అడ్వాన్స్ చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగకు రూ.15వేల అడ్వాన్స్ చెల్లించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేనిది సమాజం యొక్క మనుగడ లేదని, కోడి కూయక ముందే ఊరు లేవక ముందే నగరాన్ని శుభ్ర పరుస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆయన సలాం తెలిపారు. రామగుండం



నగర పాలక సంస్థలో దాదాపు 460 మంది పారిశుద్ధ్య కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ దసరా అని, రామగుండం నగరాన్ని ఎంతో సుందరంగా శుభ్ర పరుస్తూ, ఇంటింటికి వెళ్తూ... చెత్తను సేకరిస్తున్న కార్మికులందరికీ ఒక నెల జీతం 15వేల అడ్వాన్స్, ప్రభుత్వం, రామగుండం నగర పాలక సంస్థ, పారిశుద్ధ్య విభాగం కార్మికులకు చెల్లించాలని, దసరాకు వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుకుంటారని, వారికి పదిహేను వేల అడ్వాన్స్ కింద చెల్లించాలని, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమీషనర్‌ను కోరినట్లు దినేష్ తెలిపారు.

# బిజెపిలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన యువకులు బిజెపిలో చేరారు. శనివారం మంథనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జిచందుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల అధ్యక్షులు పెయ్యల కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్, మండల యువ మోర్చ అధ్యక్షులు కెక్కర్ల మహేష్, మంథని మండల అధ్యక్షులు బూడిద తిరుపతి, మల్లిక్ తదితరులున్నారు.



# భక్తుల కొంగు బంగారం - భక్త మార్కండేయ దేవాలయం

## - నేటి నుండి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
## - దేవాలయంలో విద్యుత్ దీపాలతో వెలుగులు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరజిల్లుతోంది.సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది.47వ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు.కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రి మాతకు,శ్రీ దుర్గాదేవి ప్రతిమను నెలకొల్పనున్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో ఆలయం కిటకిటలాడనుంది.అయితే ఆదివారం 15వ తారీఖు నుండి 23 తేది వరకు ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలతో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు విద్యుత్ దీపాలతో వలవ వందిళ్లతో ఏర్పాట్లు పూర్తి చేసారు.మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం 8.15 ని.లకు అమ్మవారి శోభాయాత్రతో స్థానిక అంగడి బజార్ వాసం భీమయ్య సునీత ఇంటి నుండి వివిధ వేషధారణలు,విద్యార్థుల నృత్యాలు,మంగళ వాయిద్యాలతో ప్రారంభమై తహశీల్ చౌరస్తా,టవర్ సర్కిల్,సర్దార్ సత్రం,కాంతిభవన్,యావర్‌రోడ్డు మీదుగా దేవాలయంకు శోభాయాత్ర చేరనుంది.అనంతరం మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ, యోగిని, వాస్తు క్షేత్రపాలక,బ్రహ్మాది మండల దేవతా స్థాపన, అష్టాదశ శక్తిపీఠ కలశ స్థాపన,అఖండ దీప స్థాపన, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, మాలాధారణ, మహాపూజ, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం నుండి నిత్యపూజ, అంకురారోపణ, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, సోమవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిత్యపూజ, మంగళహారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ మంగళవారం ఉదయం హరిద్రా గణపతి పూజ నిత్యపూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వితరణ. బుధవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిత్యపూజ, మంగళహారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ,గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిత్యపూజ,మంగళహారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం నిత్యపూజ,బోనాల పండుగ. దీపోత్సవం, అన్నప్రసాద వితరణ,శుక్రవారం ఉదయం 8 గంటలకు విద్యార్థులచే సామూహిక సరస్వతి పూజ,నిత్య పూజ,మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ.శనివారం ఉదయం నిత్యపూజ, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం నిత్యపూజ, సంతోత్సవం, మధ్యాహ్నం చండీ హోవనం, సాయంత్రం నిత్యపూజ, వసంతోత్సవం, మంత్రపుష్పం, ఆదివారం ఉదయం నిత్యపూజ,మంగళహారతి,మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ,మధ్యాహ్నం చండీ హావనం,సాయంత్రం నిత్య పూజ,జీవనలక్ష్మి బతుకమ్మ,పూలంగి సేవ,మంగళహారతి,మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ,సోమవారం విజయదశమి ఉదయం అమ్మవారి నిత్య ఆశీర్వచనం,శోభాయాత్రతో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమాన్ వేణుగోపాల్‌చార్య కౌశిక సూచనలతో దేవాలయంలోని ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ పాటు,శ్రీ తిగుళ్ల విష్ణుశర్మతో పాటు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.

# పూల్‌వాగులో బయటపడిన శివలింగం



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ నగర్ వాగులో శనివారం శివలింగం బయటపడింది. ఇటీవల వాగులో పెద్ద ఎత్తున ఉధృతిగా ప్రవహించడంతో మట్టి కొట్టుకుపోయింది. శనివారం అక్కడి ప్రాంతంలో కొంత మంది శివలింగాన్ని గుర్తించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వాగులో శివలింగం బయట పడిన విషయం తెలియగానే కాలనీవాసులతో పాటూ పట్టణ ప్రజలు తరలివెళ్లి శివలింగాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

# కేసీఆర్ పదేళ్లలో వందేళ్ల ప్రగతి సాధించారు

## - రామగుండంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్, ఐటి పార్కు
## - మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధినేత సిఎం కెసిఆర్ అంటే 10 ఏళ్లలో వందేళ్ల ప్రగతిని సాధించారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మరో సారి ప్రజలు నాకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి సాధించి చూపిస్తానని ఆయన అన్నారు. రామగుండం కార్పొరేషన్ 31వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ప్రజా ఆంకిత యాత్రలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల బతుకులు ఏమీ మారలేదని అన్నారు. రైతులకు సాగు నీళ్లు లేవని, ప్రజలకు తాగునీళ్లు లేవని, ఎరువుల కొరతలు, కరెంట్ కోతలు, కష్టాలు కడగండ్లేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సిఎం కెసిఆర్ పాలనలో పదేళ్ల కాలంలో అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. 200 రూపాయలున్న ఆసరా పెన్షన్‌ను 2వేల రూపాయలకు పెంచారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేశారని అన్నారు. పుట్టిన పసి కందు నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందని గడప, వ్యక్తి లేరంటే అతి శయోక్తి కాదని అన్నారు. తనను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ఐదేళ్ల కాలంలో ఏం చేయాలనే నిరంతరం ఆలోచనతో, ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన పరిస్థితులు, ప్రజల అవస్థలు తెలిసిన వాడిగా రామగుండం నియోజక వర్గంలో శాశ్వత ఉద్యోగ, ఉపాధి సౌకర్యాల కల్పనకు కృషి చేశానని అన్నారు. జిల్లా కేంద్రం కాకపోయిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి, మెప్పించి మెడికల్ కళాశాలను మంజూరు చేయించామని అన్నారు. ఇప్పుడు 330 పడకలతో అప్ గ్రేడ్ అయిన జనరల్ ఆసుపత్రిలో, 60 మంది నిష్ణాతులైన ప్రొఫెసర్లతో అధునాతన వైద్య సౌకర్యం ప్రజలకు చేరువలోకి వచ్చిందని అన్నారు. దీంతో పాటు సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రి కెటిఆర్ సహకారంతో ఐటి పార్కు, ఇండస్ట్రియల్ పార్కు, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వంటి ఎన్నో సదుపాయాలను సమకూర్చారని అన్నారు. అడిగిందే తడువుగా ఐటీపలనే రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పనుల నిమిత్తం 100 మంజూరు చేశారని అన్నారు. 31 డివిజన్‌లో ఇప్పటి వరకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులను సమకూర్చడం జరిగిందని అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమకారులను రాళ్లతో కొట్టిన వారు, తుపాకులతో బెదిరించిన వారు నేడు మనం సాధించుకున్న తెలంగాణలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఓట్లు అడగటానికి మన ముందు వస్తున్నారని, అటువంటి మేక వన్నె పులుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇక్కడి ప్రజలు చైతన్యానికి ప్రతీకని, అన్ని విషయాల పట్ల అవగాహన ఉన్న వారని, రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఓటేసి రుణం తీర్చుకోవాలని, రామగుండం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. మీ అందరూ ఆశీర్వదించి తనను మరోమారు గెలిపిస్తే, రామగుండం నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కాగా ప్రజా అంకిత యాత్రలో ఇల్లిల్లూ, వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో తిరుగుతూ అందరినీ ఆత్మీయంగా పలకరించగా, ఎమ్మెల్యే చందర్‌కు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, డివిజన్‌కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, బాలరాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, మాదాసు రామ్మూర్తి, నారాయణదాసు మారుతి, జెవి రాజు, రాకం వేణు, కాల్వ శ్రీనివాస్, పీచర శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, మంద రమేష్ గౌడ్, జాహెద్ పాషా, యాసర్ల తిరుమతి, పిల్లి రమేష్, బెందె నాగభూషణం గౌడ్ తదితరులున్నారు.

# భక్తి శ్రద్ధలతో అల్ఫోర్స్ బతుకమ్మ డిలైట్-2023





**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, గంగు రజిత కమలాకర్, పుష్పకుమారి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వి.వనజా నరేందర్‌రెడ్డితో కలిసి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ విద్య సంస్థల వారి ఆధ్వర్యంలో ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ డిలైట్-2023కు ముఖ్యఅతిథిగా హాజరై సాంప్రదాయాలను అనుసరిస్తు జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు చాలా విశిష్టత ఉందని, ప్రకృతి పండుగా పిలవడం జరుగుతుందని అన్నారు. ప్రకృతిలో లభించేటువంటి వివిధ రకాల పూలతో, ఆకులతో అందంగా బతుకమ్మలను తయారు చేసి గౌరీ దేవిని ప్రతిష్ఠించి పల్లెతనాన్ని, పల్లెలకు పట్టణాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను వివిధ పాటల రూపంలో పాడుతూ బతుకమ్మ విశిష్టతను పరిరక్షిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు బతుకమ్మ వేడుకలను సంబరాలుగా అత్యంత పవిత్రతో, ప్రేమతో ఆప్యాయంగా అలకరించి అమ్మవారిని పూజించాలని చెప్పారు. పలు పాటలలో ఆడిన బతుకమ్మ చాలా ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 500 మంది బతుకమ్మలతో ప్రాంగణానికి పండుగ శోభను తెచ్చారు. ఛాంద్రయాన్ బతుకమ్మ, గుజరాతీ బతుకమ్మ, నవదుర్గా బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షంగా నిలిచాయి. అతిథులకు సాంప్రదాయ రీతిలో వాయవాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
## - మాజీ వైస్ ఎంపిపి కుదురు పాక కాంగ్రెస్‌లో చేరిక

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్గాం బిఆర్ఎస్, బిజెపిలకు భారీ షాక్ తగిలింది. సోమారపు సత్యనారాయణకు అత్యంత దగ్గర సన్నిహితుడు మాజీ వైస్ ఎంపిపి కొదురుపాక పవన్, అంతర్గాం మండల యూత్ అధ్యక్షుడు మద్దిరి సాగర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు ముర్మూర్ గ్రామం నుంచి 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా 26వ డివిజన్ మార్కండేయకాలనీలో వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో మక్కాన్‌సింగ్ చేపట్టిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం కొనసాగించారు. ఈ యాత్రలో మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజ్‌ఠాకూర్‌కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనను రామగుండం శాసన సభ్యునిగా గెలిపించాలని, ఈ ప్రాంత సమస్యలను అసెంబ్లీలో గలమెత్తి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 11 కోట్ల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకు రాలేదని అన్నారు. ఈ ప్రాంత వనరులను దోచుకోవడానికి మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్‌ప్రభుత్వంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు 10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతీ మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు రుణ మాఫీ చేస్తామని, రేషన్ షాపులో 9 రకాల వస్తువులను అందిస్తామని అన్నారు. కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ముస్తా ఫామక్కల శ్రీనివాస్, గట్ల రమేష్, నజీముద్దిన్, కొటం సతీష్, శివ, దాశికట్ల సతీష్, పీక అరుణ్, ఎంచర్ల మహేష్, కిరణ్, అజయ్ తది తరులున్నారు.

